నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 25-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:111 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

కిస్మసు పర్వదినంబున
విస్మయముగ నిలువు బొట్టు పెట్టు ఘనులకున్
భస్మమును దాల్చు బుధులకు
నస్మత్కందమ్ము నొసగి యభినందింతున్ !!

(డిసెంబరు 25 కిస్మస్ పండుగ)

-రాధశ్రీ

చురక

సకలజనం అభివృద్ధి
సంక్షేమం ఇండియా
ఆచరణ కొంతే ఐనా
ఆడుతారు దాండియా
ప్రచారాలు ప్రలోభాలు
ప్రభుత్వాల గొప్ప విద్య
అందరినీ నమ్మించే
అద్భుతాల సృష్టి మిథ్య

-వేల్పుల నారాయణ
9440433475

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఆర్థిక నిపుణులతో ప్రధాని భేటీ..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: వచ్చే ఏడాది పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. బడ్జెట్‌కు సంబంధించి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థికవేత్తలు, నిపుణులతో సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతారు. ఈ సమావేశంలో సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, సుర్జిత్ భల్లా, దీకే జోషి సహా ప్రముఖ ఆర్థికవేత్తలు సమావేశానికి హాజరయ్యారు.

ఇదిలా ఉండగా భారతదేశ 2024-25 ఆర్థిక వృద్ధి మందగమనం నేపథ్యంలో ప్రధాని సమావేశం నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 5.4 శాతానికి పడిపోయింది. దాదాపు రెండేళ్ల కనిష్టానికి చేరింది. ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది. గతేడాది ఇదే త్రైమాసికంలో జీడీపి ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గడిచిన ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 6.7 శాతానికి పరిమితమైంది. ఈ రెండింటితోనూ పోల్చినా జీడీపీ భారీ తగ్గుదల నమోదవడం ఆందోళన కలిగిస్తున్నది. మరోవైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా 6శాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని అంచనా వేయగా.. వాటి కంటే తక్కువగా పడిపోవడం గమనార్హం.

జీడీపీ 7శాతం పెరుగుతుందని రిజర్వ్ బ్యాంక్ అంచనా వేయగా.. అంచనాలకు మంచి జీడీపీ పతనమైంది. రాబోయే బడ్జెట్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటిస్తుందా.. లేదంటే సంస్కరణలను తీసుకువస్తుందా.. అనేది ఆసక్తి నెలకొన్నది. జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ట్రంప్ భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతర దేశాల వస్తువులపై సుంకాలను పెంచనున్నట్లు హెచ్చరించారు. మరోవైపు ఈ నెల 20న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో ఆర్థిక మంత్రి ప్రీ-బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పంజాబ్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు కేంద్రం నుంచి ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలు, మూల ధనం వ్యయం కోసం 50 సంవత్సరాల వడ్డీ లేని రుణాల కేటాయింపును పెంచాలని కేంద్రాన్ని కోరారు.

30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఈ నెల 30వ తేదీన సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ భేటీ కీలక అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ విధి విధానాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. భూమిలేని నిరుపేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట బోర్డు ఏర్పాటుపై చర్చ జరిగే అవకాశం ఉంది.రాష్ట్రంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు రైతుభరోసా కోసం కూడా రైతులు ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి తర్వా రైతు భరోసా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారనే విధివిధానాలపై కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది.

పోలంపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులు

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆందోళన కలగించాయి. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు కూడా చనిపోయారు. తాజాగా మరో సంఘటన చోటుచేసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహముత్తరం మండలం పోలంపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల వద్ద ఉన్న అడవి ఆముదం కాయలు తిన్న విద్యార్థులు వాంతులు, విరోచనాలు కావడంతో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అస్వస్థతకు గురైన విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మావోయిస్టు సీనియర్ నేత ప్రభాకర్‌రావు అరెస్ట్

-చత్తీస్‌గఢ్‌లో అడుపులోకి తీసుకున్న పోలీసులు
-ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లాలోని బీర్పూర్ గ్రామం

కాంకేర్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : మావోయిస్టు సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రావు అలియాస్ బల్మూరి నారాయణ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. చత్తీస్‌గఢ్ కాంకేర్ జిల్లాలోని అంతగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం నాడు ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు సోమవారంనాడు ఆయన అరెస్ట్‌ను ప్రకటించారు. ప్రభాకర్‌రావు స్వస్థలం తెలంగాణలోని కరీంనగర్ జిల్లా బీర్పూర్ గ్రామం. ప్రభాకర్‌రావు తలపై రూ. 25లక్షల రివార్డు ఉందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఆయన అరెస్ట్ ఒక ముందడుగు అని ఓ సీనియర్ పోలీసు అధికారి పేర్కొన్నారు. ప్రభాకర్‌రావు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారని బస్తర్ రేంజ్ ఐజి సుందర్‌రాజు వెల్లడించారు. 57ఏళ్ల ప్రభాకర్‌రావు మావోయిస్టు అగ్రనేతలకు అత్యంత సన్నిహితుడని, నక్సల్స్‌కు సంబంధించిన లాజిస్టిక్స్ సరఫరా ఇంచార్జీగా కూడా వ్యవహరిస్తూ ఉంటారని వివరించారు. కొద్ది రోజులుగా ప్రభాకర్‌రావు కదలికపై నిఘా ఉంచామని, పక్కా సమాచారంతో ఆయనను చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. తాజా అరెస్ట్ ఉత్తర బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బ అని సుందర్‌రాజు అభివర్ణించారు. ఈ ప్రాంతంలో నక్సల్స్‌ను మరింత కట్టడి చేయడంలో ప్రభాకర్‌రావు అరెస్ట్ తోడ్పడుతుందన్నారు. చత్తీస్‌గఢ్ సహా వివిధ రాష్ట్రాల్లో ఆయనపై డజన్ల కొద్ది క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు.ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని మావోయిస్టు అగ్రనేతలతో ప్రభాకర్‌రావుకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నట్లు వివరించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు బసవరాజు, రామచంద్రారెడ్డి, దేవ్‌జీ, కొస, సోను, మల్లరాజ రెడ్డి అలియాస్ సంగ్రామ్, ప్రభాకర్‌రావు భార్య, డివిజనల్ కమిటీ సభ్యులు రాజె కాంగె(రావుఘాట్ ఏరియా కమిటీ) లతో ఈయనకు సత్సంబంధాలు ఉన్నట్లు ఐజి పేర్కొన్నారు. అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్, చత్తీస్‌గఢ్‌లోని ఉత్తర బస్తర్, కొయిలిబెడ, మన్పూర్‌మొహ్లా ఏరియాల్లో ప్రభాకర్‌రావు విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించారని అన్నారు. 200507 మధ్య మావోయిస్టు సప్లై టీమ్, అర్బన్ నెట్‌వర్క్ కోసం కూడా పనిచేశారని తెలిపారు.

గ్రామానికో రెవెన్యూ అధికారి.. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సిసిఎల్ఎ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేత దిశగా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. దీంతో ఆయా గ్రామాల్లో క్వాలిఫైడ్ విఆర్ఒ, విఆర్ఎలు నుంచి డేటా సేకరణ ప్రారంభిస్తున్నట్లు సదరు ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈ నెల 28వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సదరు ఉత్తర్వుల్లో పేర్కొంది.

ప్రభుత్వ నిర్ణయం పట్ల టిజిఆర్ఎస్ఎ హర్షం

భూభారతి చట్టంలో భాగంగా రాష్ట్రంలో గ్రామానికో రెవెన్యూ అధికారి రానున్నారని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఎ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం పేర్కొన్నారు. అందులో భాగంగానే వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న పూర్వ విఆర్ఒ, విఆర్ఎల నుంచి ఆప్షన్లను కోరుతూ సిసిఎల్ఎ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఇదంతా కూడా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి కృషి ఫలితంగానే సాధ్యమైందన్నారు. ఈ నిర్ణయం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలిపారు. మొదట్నించీ పూర్వ విఆర్ఒ, విఆర్ఎలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని టిజిఆర్ఎస్ఎ ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. వీరి రాకతో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో పాటు క్షేత్రస్థాయిలో రెవెన్యూ సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయన్నారు. రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రెవెన్యూ ఉద్యోగులపై భారం కూడా తగ్గుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లుగా తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 370 దరఖాస్తులు

హైదరాబాద్, డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో మొత్తం 370 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 107, విద్యుత్ శాఖకు సంబంధించి 80, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 65, ప్రవాసి ప్రజావాణి సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 114 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

రేవతి కుటుంబానికి అండగా సినీ రంగం... దిల్ రాజు

హైదరాబాద్, డిసెంబర్ 24:సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతి చెందడం బాధాకరమన్నారు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, సినీ నిర్మాత దిల్ రాజు. ఆమె కుటుంబానికి చిత్ర పరిశ్రమ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి శ్రీతేజ్ ను నేడు పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ.. ఈ ఘటనను ఎవరైనా కావాలని చేస్తారా.. రేవతి కుటుంబం వినోదం కోసం సినిమాకు వెళితే ప్రమాదవశాత్తు ఇలా జరిగిందని ఆవేదన చెందారు. రేవతి భర్త భాస్కర్‌కు శాశ్వత ఉపాధిని కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. సినిమా పరిశ్రమలో శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.కాగా, రేవంత్ రెడ్డి తనను ఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమించారని, అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు ఆయనను కలవలేకపోయానన్నారు. అమెరికా నుంచి రాగానే సీఎంను కలిసినట్లు చెప్పారు. అల్లు అర్జున్ సహా సినిమా పెద్దలను కలుస్తానని? అనంతరం పరిశ్రమ అభిప్రాయాన్ని రేవంత్ రెడ్డికి చెబుతానన్నారు. ఇందుకోసం రేపు లేదా ఎల్లుండి సీఎంను మరోసారి కలుస్తానన్నారు. తాను ప్రభుత్వాన్ని, సినీ పరిశ్రమను సమన్వయం చేస్తానన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతుందనేది దుష్ప్రచారం మాత్రమే అన్నారు. చిత్ర పరిశ్రమకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలో సీఎంను కలిసి అన్ని విషయాలపై చర్చిస్తామన్నారు. ఎలాంటి సమస్య రాకుండా చూసే బాధ్యత తనదే అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ వేగంగా రికవరీ అవుతున్నాడని తెలిపారు.

అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్ 24: రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 31వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. జనవరి 1 నుంచి మార్చి 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. అమిత్ షా రాజీనామాకు డిప్యూటీ సీఎం భట్టి డిమాండ్

ఖమ్మం, డిసెంబర్ 23: రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే పార్లమెంట్ లో స్వయాన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. తక్షణమే ఆయన కేంద్ర హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అమిత్ షా రాజీనామా కోరుతూ ఖమ్మం జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రపంచంలోనే భారత దేశం అత్యున్నత విలువలు కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం ఉందని అన్నారు. ఈ స్వాతంత్ర్య భారత దేశంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోమ్ మంత్రి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని తెలిపారు.

మరోవైపు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రపంచ దేశంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం.. భారత దేశం అన్నారు. దేశంలో అన్ని కులాలు, మతాలు అన్న దమ్ములా కలిసి ఉంటున్నామని తెలిపారు.

మధ్యధరా సముద్రంలో మునిగిపోయిన రష్యా నౌక

రష్యా డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ సంఘటన జరిగింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ సంఘటన చర్చనీయాంశమైంది. ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యా లోని సెయింట్ పీటర్‌బర్గ్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దాని నుంచి సిగ్నల్ అందింది.

జమ్మూకశ్మీర్‌లో ఘోర ప్రమాదం.. లోయలో పడిపోయిన జవాన్ల వాహనం..

జమ్మూకశ్మీర్ , డిసెంబర్ 24: జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. జవాన్లతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. దీంతో పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. 300 అడుగుల లోతున్న లోయలో జవాన్ల వాహనం పడిపోయింది.

పీవీ సింధు కళ్యాణ సంబురం.. చిత్రమాలిక !

హైదరాబాద్, డిసెంబర్ 24:భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు ఇటీవల వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దత్తా సాయితో కలిసి సింధు ఏడడుగులు వేసింది.

వీరి వివాహం ఆదివారం రాజస్థాన్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, ప్రత్యేక అతిథుల మధ్య ఘనంగా జరిగింది.

కాగా, నేడు సింధు, సాయి తమ పెళ్లి ఫోటోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పంచుకున్నారు. చూడముచ్చటగా ఉన్న కొత్త జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ప్రేమాభిమానాలను పంచే పండుగ క్రిస్మస్

(25 డిసెంబర్ : "క్రిస్మస్ పర్వదినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న 2 బిలియన్ల క్రిస్టియన్లు 25 డిసెంబర్ శుభ గడియల్లో ఘనంగా జరుపుకునే ప్రధాన పండుగ క్రిస్మస్ అని మనకు తెలుసు. "గాడ్స్ కన్ లేదా దేవుడి కుమారుడి"గా జీసస్ క్రీస్ట్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకుంటారు. క్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం, కరుణ, శాంతి, సద్భావనలు, క్షమాగుణాలను మరోసారి మననం చేసుకోవడం, ప్రవక్తల ప్రవచనాల ద్వారా వినడం ఆ పండుగ ప్రత్యేకం. దురాశ, చేటు భావనలకు తావులేని మానవజాతి నిర్మింపబడాలని క్రీస్తు బోధించడం జరిగింది. ఇండ్లను విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించడం, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనను చేయడం, బంధుమిత్రులతో కలిసి శుభాకాంక్షలు పంచుకోవడం, క్రీస్తు జననాన్ని ఆహ్వానిస్తూ ప్రార్థనా గీతాలను (లేదా కరోల్స్) ఆలపించడం, కానుకలు పంచుకోవడం, ప్రత్యేక వంటలను ఆస్వాదించడం, కేకులు పంచడం, క్రిస్మస్ ట్రీని అలంకరించడం, శాంతా క్లాజ్ రూపాలను ధరించడం లేదా ఆహ్వానించడం లేదా రూపాలను ఏర్పాటు చేసుకోవడం, అరటి/మామిడి కొమ్మలతో అలంకరించడం, మట్టి ప్రమిదల్లో చమురు వేసి ఇంటిపై భాగాన అమర్చి వెలిగించడం లాంటి పలు కార్యక్రమాలను పవిత్ర భావనలతో చేయడం చూస్తుంటాం. ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించిన ఈ పండుగలో అన్ని మతాల ప్రజలు కూడా పాల్గొనడం, శుభాకాంక్షలు తెలియజేయడం గమనిస్తున్నాం.

మేరీ మాతకు క్రీస్తు జననం:

బెత్లహామ్ నగరంలో మేరీ మాతకు క్రీస్తు జన్మించారని మనకు తెలుసు. బైబిల్‌లో జీసస్ క్రీస్తు పుట్టిన రోజును స్పష్టంగా వర్ణించనప్పటికీ క్రీస్తుశకం 336 ప్రాంతంలో రోమన్ రాజులు శీతాకాల ముగింపు వేళల్లో "అజేయ సూర్యుడి పునర్జన్మ లేదా ది రీబర్త్ ఆఫ్ ఇన్విన్సిబుల్ సన్"గా 25 డిసెంబర్‌న నిర్వహించుకోవడం ఆచారంగా మారింది. జీసస్ క్రీస్తు ప్రపంచాన్ని వెలుగులమయం (లైట్ ఆఫ్ ది వరల్డ్) చేసిన రోజుగా 25 డిసెంబర్‌కు ప్రాధాన్య ఇవ్వబడింది. కొన్ని క్రిస్టిమన్ సమూహాలు క్రీస్మస్ పండుగను జనవరి 06 లేదా మార్చి 25న (మేరీ మాత గర్భవతి అయిన రోజు) కూడా నిర్వహిమచుకుంటున్నారు. క్రీస్తు శకం 52 ప్రాంతంలో సెయింట్ థామస్ అనే క్రైస్తవ బోధకుడు భారత దేశానికి క్రిస్టియానిటీని పరిచయం చేసినట్లుగా చెబుతారు. నేడు భారత దేశవ్యాప్తంగా 24 మిలియన్లు క్రిస్టియన్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలు, గోవా, కేరళ, తమిళనాడు, పాండుచ్చేరీ లాంటి రాష్ట్రాల్లో క్రిస్టియన్ల జనాభా అధికంగా కనిపిస్తుంది. ముంబాయి మహానగరంలో కూడా ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది.

క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతియుత సహజీవనం, కరుణ, దయ, క్షమాగుణాలను అలవాటు చేసుకొని విశ్వ మానవాళి సమైక్య భావనలతో జీవితాలను సుసంపన్నం చేసుకోవాలని, దురాశ, చెడు ఆలోచనలకు దూరంగా ఆదర్శప్రాయంగా జీవితాలను గడపడానికి కృషి చేయడమే అసలైన క్రీస్మస్ పండుగ కావాలని కోరుకుందాం. క్రిస్టియన్ సమాజానికి జీసస్ క్రీస్ట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్..

అమరావతి, డిసెంబర్ 24: నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం కడప జిల్లా ఇడుపులపాయ చేరుకున్నారు. బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరిన వైయస్ జగన్ మొదట ఇడుపులపాయ వైయస్సార్ ఘాట్ చేరుకుని తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన సమాధిపై పూలమాలవేసి నివాళు లర్పించారు.

అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్‌లోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో వైయస్ జగన్, కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. హెలికాప్టర్ లో ఇడుపులపాయకు చేరుకోన్న జగన్ కు ఎంపీ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఏపీఎన్ఆర్టీసీ మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ప్రార్థనల అనంతరం వైయస్ జగన్ జిల్లా వైసీపీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. సమావేశం అనంతరం ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్ళి రాత్రికి అక్కడ నివాసంలో బసచేస్తారు.

కాగా, వైఎస్ జగన్ 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డి పల్లిలో రామాలయాన్ని ప్రారంభించిన అనంతరం జగన్ పులివెందుల చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. 26న పులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వై ఎన్ జగన్ ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. ఇక, 27న ఉదయం 9గంటలకు జగన్ పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి హాజరవుతారు. అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

తిరుపతిలో అన్నమయ్యకు అపచారం..

తిరుపతి, డిసెంబర్ 24: తిరుపతి నగరంలోని ఆర్ సి రోడ్డు సెంటర్ లో ఉన్న అన్నమాచార్య విగ్రహం తలపై ఎవరో అన్యమత టోపీ పెట్టడం సంచలన వివాదం రేపుతోంది. దాన్ని గమనించిన కొందరు ఆందోళన చేపట్టారు. వారికి ఇటీవల ఎస్వి యూనివర్సిటీలో అన్యమత ప్రచారం చేస్తున్నారని ఒక అధ్యాపకునిపై దాడి చేసిన వారు మద్దతుగా నిలిచారు. ఇంతలో జోక్యం చేసుకున్న కొందరు ఆ టోపీని తీసివేశారు. నిత్యం రద్దీగా ఉండే ఆ సెంటర్ లో ఎవరో కావాలనే మతపరమైన వివాదం రేపడానికే చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తిరుపతి నగరంలో గతంలో ఎన్నడూ జరగని ఈ ఘటన పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ప్రముఖ హిందూ ధార్మిక క్షేత్రం తిరుపతిలో అన్నమయ్యకు అపచారం చేసిన వారిని సీసీ కెమెరాల ఆధారంగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని బీజేపీ అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో ఉద్రిక్తత సృష్టించే ఇటువంటి ఘటనలను క్రైస్తవ మత పెద్దలు కూడా ఖండించాలన్నారు.

దీనిపై స్పందించిన టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఈ ఘటనపై దర్యాప్తు జరిపించి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకుడు కందారపు మురళి తిరుపతిలో మతపరమైన అశాంతిని రేపడానికి ఒక పథకం ప్రకారం కొందరు ప్రయత్నిస్తున్నారని అనుమానాలు వ్యక్తం చేస్తూ కారణమైన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేడు కెన్-బెత్వా నదుల జాతీయ అనుసంధాన పథకానికి ప్రధాని శంకుస్థాపన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా ఈ నెల 25న ప్రధానమ్రంతి శ్రీ నరేంద్రమోదీ మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 12.30 గం.లకు ఖజురాహోలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేస్తారు.

జాతీయ దృక్పథ ప్రణాళికలో భాగంగా దేశంలో మొట్టమొదటి నదీ అనుసంధాన కార్యక్రమమైన కెన్ – బెత్వా నదుల జాతీయ అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచి, లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తారు. వీటితో పాటు నిర్మించే జలవిద్యుత్ కేంద్రాలు 100 మెగావాట్ల కంటే ఎక్కువ హరిత విద్యుత్ ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రాజెక్టు అనేక ఉద్యోగావకాశాలను కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా స్మారక తపాలాబిళ్ల, నాణేలను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. అలాగే 1153 అటల్ సుశాసన్ భవనాలకు శంకుస్థాపన చేస్తారు. ప్రాంతీయ స్థాయిలో గ్రామ పంచాయతీలు సుపరిపాలన అందించేలా విధులు, బాధ్యతలు నిర్వహించడంలో ఈ భవనాలు కీలకపాత్ర పోషిస్తాయి.

ఇంధన సమృద్ధి సాధించడంతో పాటు హరిత విద్యుత్తును ప్రోత్సహించే విషయంలో తన అంకితభావానికి నిదర్శనంగా మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఉన్న ఓంకారేశ్వర్‌లో నీటి పై తేలియాడే సోలార్ ప్రాజెక్టును ప్రధాని ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు కర్బన ఉద్గారాలను తగ్గించి 2027 నాటికి నన్నా కర్బన ఉద్గారాలను సాధించాలనే ప్రభుత్వ లక్ష్యానికి తోడ్పడుతుంది. అలాగే నీరు ఆవిరి కాకుండా చేసి జల సంరక్షణలోనూ సహాయపడుతుంది.

వెయ్యి కోట్లతో విజయవాడను అభివృద్ధి చేస్తాం.. ఎంపీ కేసినేని శివనాథ్

-రాష్ట్రంలోనే అగ్రగామిగా విజయవాడ
-అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..
-అనుగుణంగా డీపీఆర్ సిద్ధం
-2014-19లో చేసిన అభివృద్ధిని మరిపించే విధంగా అభివృద్ధి చేస్తాం..
-నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

అమరావతి, డిసెంబర్ 24: ఇటీవల వచ్చిన వరదలకు నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటుగా అమృత్ పథకంలో భాగంగా నగరానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి రాష్ట్రంలోనే విజయవాడను అగ్రగామిగా నిలుపుతామని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేసినేని శివనాథ్ ప్రకటించారు. అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. నగరంలోని తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ లోని టిక్కిల్ రోడ్డు, గీతాంజలి అపార్ట్ మెంట్ వీధిలో సుమారు తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంగళవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ? 2014-19 సంవత్సరంలో చంద్రబాబు నగరాన్ని అభివృద్ధి చేశారని, ఆ అభివృద్ధిని మరిపించే విధంగా ఇప్పుడు మళ్లీ మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టడమే కాకుండా, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, ఎస్టీపీలను నిర్మాణం చేశామన్న అయన నగరంలోని రహదారులను అన్నింటినీ నిర్మాణం చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చేస్తామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ గత ఐదు సంవత్సరాల పాలనలో ఒక్కసారి కూడా జిల్లా అభివృద్ధి సమావేశం నిర్వహించలేదన్నారు. జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశాలపై మంత్రులు, ప్రజా ప్రతినిధులు కలిసి చర్చించుకొని ప్రణాళిక రూపొందించి దాని ప్రకారం అభివృద్ధి చేయడానికి ఈ సమావేశాలు నిర్వహించడం వల్ల వీలు కలుగుతుందన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల కాలంలోనే ఎంపీ కేశినేని శివనాథ్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడమే కాకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డీడీఆర్ సీ సమావేశం నిర్వహించి జిల్లా అభివృద్ధిపై చర్చించామని తెలిపారు. ఈ సమావేశమే కాకుండా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు అందరితో సమావేశం నిర్వహించి అభివృద్ధిపై సమీక్షలు నిర్వహించామన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని పాపాలే తప్ప రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా చేయలేదన్నారు. వైఎస్ఆర్సీపీ గత ఐదు సంవత్సరాల పాలనలో నగరంలోని ఒక మురుగు కాలువలు కూడా పూడిక తీయలేదని అందువల్లనే నగరంలో చిన్నపాటి వర్షానికే నగరంలోని రహదారులు చెరువులను తలపించే విధంగా మారుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూడిక తీయించి కాలువలను శుభ్రం చేయించామన్నారు.

ప్రజల నుంచి అత్యధికంగా పన్నులను వసూలు చేసిన వైఎస్ ఆర్సీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేయలేదన్నారు. మంత్రి మండలి, డీడీఆర్ సీ మీటింగ్, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థలోని కార్పోరేటర్లు ఇలా అందరూ సమిష్టిగా చర్చించుకుని అభివృద్ధికి ఏం చేయాలనే విషయాలపై ప్రణాళిక రూపొందించుకొని వాటిని అధికారులకు చెప్పి అభివృద్ధి చేయిస్తున్నామన్నారు. వచ్చే నెల జనవరి నుంచి అమరావతి పరిధిలో జరగనున్న అభివృద్ధి పనులతో విజయవాడ రూపురేఖలు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, డివిజన్ సెక్రటరీ ఎమ్.రామకృష్ణ, డివిజన్ నాయకులు వీరా రెడ్డి, కృపారావు, కర్రి సురేష్, వి.అరుణ, గిరిబాబు, నాగేశ్వరరావు, స్థానికులు పొన్నం అనిల్ బాబు, పొన్నం శేషగిరిరావు, సుభాషిణి, కోగంటి రామారావు, కోమటి శ్రీధర్ బాబు, ఎండ్లూరి పుల్లయ్య, బద్దూరి వీరారెడ్డి, మల్లెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూలిన గోడ.. పోయిన ప్రాణం

అమరావతి, డిసెంబర్ 24: శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని రాజీవ్ గాంధీ నగర్ లో మంగళవారం ప్రహరీ గోడ కూలి గంగులప్ప (53) అనే కూలీ దుర్మరణం చెందాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కదిరి రూరల్ మండలం గ్రామంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన గంగులప్ప కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇందులో భాగంగా కదిరి పట్టణంలోని రాజీవ్ గాంధీ నగర్ లో ఒక పాత ఇల్లును కూలగొట్టే పనిని ఒప్పందం చేసుకున్నాడు.

పైకప్పు మొత్తం కూల్చివేశాడు. అయితే ప్రహరీ గోడ తొలగించే సమయంలో అదే గోడ కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్య, ముగ్గురు కుమారులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతుడిని చూసి, తమ కుటుంబ పెద్దను కోల్పోయాం.. ఇక మాకు దిక్కెవరు అంటూ బోరున విలపించారు. కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ. 446.49 కోట్ల ఆర్థిక సాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 'పదిహేనో ఆర్థిక సంఘం (టీఎ ఎఫ్‌సీ) గ్రాంట్ల'తోపాటు యునైటెడ్ రెండో వాయిదా రూపంలో రూ.1598.80 కోట్లను ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన గ్రామీణ స్థానిక సంస్థలకు విడుదల చేసింది. ఈ నిధులు ఆ రాష్ట్రంలో అర్హత కలిగిన మొత్తం 75 జిల్లా పంచాయతీలు, 826 బ్లాక్ పంచాయతీలతోపాటు 57,691 గ్రామ పంచాయతీలకు ఇస్తారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ స్థానిక సంస్థలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో పదిహేనో ఆర్థిక సంఘం (టీఎ ఎఫ్‌సీ) గ్రాంట్లు, అదే ఆర్థిక సంవత్సరానికి యునైటెడ్ గ్రాంట్లలో రెండో వాయిదా రూపంలో రూ. 420.9989 కోట్లే కాక, నిలిపి ఉంచిన యునైటెడ్ గ్రాంట్ల ఒకటో వాయిదా రూ.25.4898 కోట్లను కూడా విడుదల చేశారు. ఈ నిధులను అర్హత కలిగిన 13,097 ఎన్నికైన గ్రామ పంచాయతీలకూ, 650 బ్లాక్ పంచాయతీలకూ రాష్ట్రంలోని మొత్తం 13 జిల్లా పంచాయతీలకూ ఇస్తారు.

కేంద్ర ప్రభుత్వం పదిహేనో ఆర్థిక సంఘం (టీఎ ఎఫ్‌సీ) గ్రాంట్లను రాష్ట్రాలలో గ్రామీణ స్థానిక సంస్థలకు విడుదల చేయాలని పంచాయతీరాజ్ శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖల (తాగునీరు, పారిశుధ్యంల విభాగం) ద్వారా సిఫార్సు చేస్తే, ఆర్థిక శాఖ ఆ నిధులను విడుదల చేస్తుంది. కేటాయించిన గ్రాంట్లను ఒక ఆర్థిక సంవత్సరంలో రెండు వాయిదాల రూపంలో ఇవ్వాలని సిఫార్సు చేసి, ఆ ప్రకారం విడుదల చేస్తారు.

యునైటెడ్ గ్రాంట్లను పంచాయతీ రాజ్ సంస్థలు (పీఆర్ఐలు), గ్రామీణ స్థానిక సంస్థలు (ఆర్ఎల్‌బీలు) రాజ్యాంగ పదకొండో షెడ్యూలులో ఉల్లేఖించిన ఇరవై తొమ్మిది (29) అంశాల కింద జీతాలు, ఇతర సిబ్బంది ఖర్చులు మినహా నిర్దిష్ట ప్రాంతాల ముఖ్యావసరాలను తీర్చడానికి వినియోగించుకొంటాయి. టైడ్ గ్రాంట్లను పారిశుధ్య నిర్వహణ, ఓడీఎఫ్ స్థితి నిర్వహణల వంటి ప్రాథమిక సేవల కోసం ఉపయోగించవచ్చు.

ఇంకా దీనిలో గృహ వ్యర్థాల నిర్వహణ, శుద్ధి, మానవ విసర్జనలు, ఇతరత్రా వ్యర్థాల నిర్వహణకు తోడు, తాగునీటి సరఫరా, వాననీటి ఇంకుడుగుంతల నిర్వహణ, వాటర్ రీసైక్లింగ్ వంటివి కూడా కలిసి ఉంటాయి.

భారతదేశంలో క్షేత్రస్థాయి ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరచే ప్రధాన ప్రయత్నంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వం పదిహేనో ఆర్థిక సంఘం గ్రాంట్లను నేరుగా పంచాయతీ రాజ్ సంస్థలకు (పీఆర్ఐలు), రూరల్ లోకల్ బాడీలకు (ఆర్ఎల్‌బీలు) మళ్ళించి, తద్వారా గ్రామీణ స్థానిక పాలన ముఖచిత్రంలో పేను మార్పులు తీసుకువస్తోంది. ఈ వ్యూహాత్మక ఆర్థిక సాధికారత కల్పన స్థానిక పాలనలో ఒక క్రాంతిని తెస్తూ, జవాబుదారతనాన్ని పెంచి, పల్లెస్థాయిలో స్వయంసమృద్ధిని పెంచి పోషిస్తున్నది. ప్రధాని చెబుతున్న 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' (అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి విశ్వాసాన్ని గెల్చుకోవడం, అందరి ప్రయత్నాలు) అనే ఆశయానికి అనుగుణంగా ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రజల ప్రాతినిధ్యాన్ని విస్తరిస్తూ, వృద్ధి ఫలాలను అన్ని వర్గాలవారికీ చేరేవేయడంలో ఒక కీలక పాత్ర పోషిస్తోంది. సాధికారతను పొందిన ఈ స్థానిక సంస్థలు మార్పునకు ఒక శక్తిమంతమైన ఇంజిన్లుగా పనిచేస్తూ, ప్రతి ఒక్క గ్రామం తన సొంత భవితను తీర్చిదిద్దుకొంటూ దేశ సమృద్ధిలో తన వంతు పాత్రను పోషించి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) గమ్యాన్ని భారత్ చేరుకొనేటట్టుగా ఈ సంస్థలు సారథ్య బాధ్యతను తీసుకొంటున్నాయి.

1153 అటల్ గ్రామ్ సుశాసన్ భవనాలకు శంకుస్థాపన చేయనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసెంబర్ 25వ తేదీన మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు.

మధ్యాహ్నం 12:30 గంటలకు ఆయన ఖజురహోలో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.

జాతీయ దృక్పథ ప్రణాళిక కింద దేశంలోనే మొట్టమొదటి నదుల అనుసంధానం ప్రాజెక్టు అయిన కెన్–బెత్వా నదిని అనుసంధానించే జాతీయ ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు.

ఈ ప్రాజెక్ట్ మధ్యప్రదేశ్ మరియు ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జిల్లాలకు నీటిపారుదల సౌకర్యాన్ని అందిస్తుంది, తద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది.

ఈ ప్రాజెక్టు ద్వారా మండల ప్రజలకు తాగునీటి సౌకర్యం కూడా కల్పించనున్నారు. దీనితో పాటు, జలవిద్యుత్ ప్రాజెక్టులు 100 మెగావాట్లకు పైగా గ్రీన్ ఎనర్జీకి దోహదం చేస్తాయి. ఈ ప్రాజెక్ట్ అనేక ఉపాధి అవకాశాలను సృష్టించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.మాజీ ప్రధాన మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా స్మారక స్టాంపు మరియు నాణేన్ని ప్రధాన మంత్రి విడుదల చేస్తారు. 1153 అటల్ గ్రామ్ సుశా సన్ భవనాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.

ఈ భవనాలు స్థానిక స్థాయిలో సుపరిపాలనకు దారితీసే గ్రామ పంచాయతీల పని మరియు బాధ్యతల ఆచరణాత్మక నిర్వహణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఇంధన సమృద్ధి మరియు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడంలో తన నిబద్ధతకు అనుగుణంగా, ప్రధాన మంత్రి మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలోని ఓంకారేశ్వర్‌లో స్థాపించబ డిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారు.

ఈ ప్రాజెక్ట్ కర్బన ఉద్గారాలను తగ్గిస్తుంది మరియు 2070 నాటికి నికర సున్నా కార్బన్ ఉద్గారాల ప్రభుత్వ మిషన్‌కు దోహదపడుతుంది. ఇది నీటి ఆవిరిని తగ్గించడం ద్వారా నీటి సంరక్షణలో కూడా సహాయపడుతుంది.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు -ముగ్గురి దుర్మరణం

అమరావతి, డిసెంబర్ 24:ఏపీలో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం చిన్న కొజ్జిరియ సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం అతివేగంగా వచ్చిన కారు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.

ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ కదిరిశెట్టి సోమేశ్వరరావు, ఎం లావణ్య, స్నేహ గుప్తా మృతి చెందారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకుని క్షతగాత్రులను, మృతులను ఆసుపత్రికి తరలించారు.



నైట్రిక్ ఆక్సైడ్ వుండ్ డ్రెస్సింగ్ మరియు క్యాన్సర్ కేర్ ఫెసిలిటీల విస్తరణకు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:న్యూక్లియర్ పవర్ ప్రోగ్రామ్‌లో, అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ & రీసెర్చ్ , యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ , హెవీ వాటర్ బోర్డ్ , ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ,భారతీయనాభికియావిద్యుత్ నిగమ్ లిమిటెడ్ , భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ మరియు ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ ప్రధాన పాత్ర పోషించాయి.

గత అక్టోబర్ నుండి, యొక్క నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాల్లో 15,598 టన్నుల యురేనియం ఆక్సైడ్ వనరులు పెరిగాయి. దేశం యొక్క మొత్తం యురేనియం ఆక్సైడ్ వనరు 4,25,570 టన్నుల జఒ8కి నవీకరించబడింది.

భారతదేశంలోని పురాతన యురేనియం గని, జాదుగూడ మైన్స్‌లో కొత్త నిక్షేపం యొక్క ముఖ్యమైన ఆవిష్కరణ, ప్రస్తుత గని లీజు ప్రాంతంలో మరియు చుట్టుపక్కల కనుగొనబడింది. ఇది లేకుంటే క్షీణిస్తున్న గని యొక్క జీవితాన్ని యాభై సంవత్సరాల కంటే ఎక్కువ పెంచుతుంది.

గుజరాత్‌లోని కక్రావర్‌లో దేశీయ 700 యొక్క మొదటి రెండు యూనిట్లు ఈజ 2023-24లో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించాయి. రావత్‌భట అటామిక్ పవర్ ప్రాజెక్ట్ యూనిట్-7, 16 మంజూరైన రియాక్టర్‌ల శ్రేణిలో 3వ స్వదేశీ 700 ఓచివ ఖఉఇచిఖీ, ప్రాథమిక ఇంధన లోడింగ్‌ను పూర్తి చేసింది మరియు మొదటి క్లిష్టతను సాధించింది.

క్లోజ్డ్ ఫ్యూయల్ సైకిల్ భారతీయ అణుశక్తి కార్యక్రమానికి మూలస్తంభంగా ఉంది, దేశం యొక్క మొట్టమొదటి ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ అనేక మైలురాళ్లను సాధించడం ద్వారా చాలా సంఘటనలతో కూడిన సంవత్సరాన్ని కలిగి ఉంది, అవి ప్రధాన పాత్రలో ప్రాథమిక సోడియం నింపడం, నింపిన సోడియం యొక్క శుద్ధీకరణ. మరియు మొత్తం నాలుగు సోడియం పంపులను ప్రారంభించడం 2 ప్రాథమిక సోడియం పంపులు ఉ 2 సెకండరీ సోడియం పంపులు.గౌరవనీయ ప్రధానమంత్రి సమక్షంలో 4 మార్చి 2024న మొదటి రియాక్టర్ కంట్రోల్ రాడ్‌ను లోడ్ చేయడంతో కోర్ లోడింగ్ ప్రారంభించబడింది.

ప్రహ్లాద్ జోషి జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం కీలక కార్యక్రమాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రి మరియు నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి జాతీయ వినియోగదారుల దినోత్సవం 2024 వేడుకలకు అధ్యక్షత వహించారు, ఈ రోజు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అనేక వినియోగదారుల అనుకూల కార్యక్రమాలను ప్రారంభించారు.

జాతీయ వినియోగదారుల దినోత్సవం వినియోగదారుల హక్కులు మరియు అవసరాలను గుర్తించడానికి మరియు గత సంవత్సరంలో వినియోగదారులను రక్షించడంలో మరియు సాధికారత కల్పించడంలో విభాగం చేసిన ముఖ్యమైన పురోగతిని హైలైట్ చేయడానికి అంకితం చేయబడింది. ఈ సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవం యొక్క థీమ్ "వర్చువల్ హియరింగ్స్ డిజిటల్ యాక్సెస్ టు కన్స్యూమర్ జస్టిస్", ఇది వినూత్న పరిష్కారాలు మరియు పారదర్శక పరిష్కార వ్యవస్థల ద్వారా వినియోగదారుల సంక్షేమాన్ని పెంపొందించే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

శ్రీ ప్రహ్లాద్ జోషి తన ప్రారంభోపన్యాసంలో, ఫిర్యాదుల వర్చువల్ హియరింగ్స్ వినియోగదారులకు డిజిటల్ యాక్సెస్‌ను అందజేస్తోందని, ఇది వినియోగదారులకు సమర్థవంతమైన మరియు అందుబాటులో ఉండే న్యాయాన్ని నిర్ధారించడంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. CCPA తన క్లాస్ యాక్షన్ సూట్‌లు మరియు చర్యల ద్వారా వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం గత సంవత్సరాల్లో సాధించిన విజయాలపై మంత్రి ఉద్ఘాటించారు. CCPA వారిపై చర్య తీసుకున్న తర్వాత కోవిడ్-19 లాక్‌డౌన్ కారణంగా రద్దు చేయబడిన విమాన టికెట్ల కారణంగా ప్రభావితమైన వినియోగదారులకు ట్రావెల్ కంపెనీలు రూ. 1454/- కోట్లను రీఫండ్ చేయడం, 45 కోచింగ్ సెంటర్‌లపై కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లపై తీసుకున్న చర్యలు వంటి కొన్ని మైలురాయి విజయాలు పేర్కొన్నాయి. తప్పుదోవ పట్టించే ప్రకటనల కోసం దేశవ్యాప్తంగా, కార్ సీట్ బెల్ట్ అలారం స్టాపర్ క్లిప్‌లు ఈ 5 నుండి తొలగించబడ్డాయి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్, షాప్‌క్లూస్ మరియు మీషోలకు వ్యతిరేకంగా CCPA ఆమోదించిన ఆర్డర్‌ల ఆధారంగా ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు వినియోగదారుల హక్కులను ఉల్లంఘించే మరియు అన్యాయమైన వాణిజ్య అభ్యాసాన్ని వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ప్రకారం అటువంటి ఉత్పత్తులన్నింటినీ తొలగించడానికి. కంపెనీలకు 13 నోటీసులు జారీ చేయడం ద్వారా సర్రోగేట్ ప్రకటన. అతను ఇంకా, గ్రీన్‌వాషింగ్ మరియు తప్పుదారి పట్టించే పర్యావరణ దావాల నివారణ మరియు నియంత్రణ కోసం క్రింది మార్గదర్శకాలు, 2024 మరియు కోచింగ్ సెక్టార్ 2024లో తప్పుదారి పట్టించే ప్రకటనల నివారణ మరియు నియంత్రణ కోసం మార్గదర్శకాలను విడుదల చేయడం ద్వారా CCPA చేసిన విధాన పనితీరును ప్రశంసించారు.

చీకటి నమూనాల నివారణ మరియు నియంత్రణ, 2023 కోసం మార్గదర్శకాలను జారీ చేసినందుకు మరియు చీకటి నమూనాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నందుకు CCPAని శ్రీ జోషి అభినందించారు. మరియు వినియోగదారులను రక్షించడంలో తన ప్రయత్నాలను కొనసాగించాలని అతను CCPAని ప్రోత్సహించాడు.

కేంద్ర మంత్రి మండలి నుండి అమిత్‌షాను తొలగించాలి.. ఎంపీ వంశీకృష్ణ

కరీంనగర్, డిసెంబర్ 24:అంబెడ్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు గర్హనీయమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆక్షేపించారు. పెద్దపల్లి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను కేంద్ర మంత్రి మండలి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షా ఇప్పుడు తన ముసుగు తీసాడని, ఆరు నెలల క్రితం తీస్తే బాగుండేదన్నారు. అంబేద్కర్ పేరు ఎత్తితేనే అమిత్ షాకు ఎక్కడ లేని కోపమొస్తదని ఎంపీ వంశీకృష్ణ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ముందు అమిత్ షా మాట్లాడి ఉంటే 240 ఎంపీ సీట్లు కూడా వచ్చేవి కావన్నారు.

రాజ్యసభ సాక్షిగా అమిత్ షా బాబా సాహెబ్ అంబెద్కర్ పై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమన్నారు. 75ఏండ్ల క్రితం భారత రాజ్యాంగాన్ని అంబెద్కర్ రచించారని, రాజ్యాంగం ప్రకారం దేశ ప్రజలంతా నడుస్తున్నారని గుర్తు చేశారు. దేశంలో అన్ని మతాలు, కులాలు కలిసి ఉండటం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గొప్పతనమన్నారు. బీజేపీకి 2024 ఎన్నికల్లో 400 పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రజలను చైతన్యం చేస్తూనే ఉందన్నారు. కర్ణాటకకు చెందిన ఓ ఎంపీ బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే చెప్పారన్నారు. హోంమంత్రి అమిత్ షా బడుగు, బలహీన వర్గాలను ఉద్దేశించి, మీరు తరుచూ అంబేద్కర్ పేరు చెప్పేకంటే, దేవుని పేరు చెప్పినా స్వర్గానికి పోయేవారని మాట్లడటం అన్ని వర్గాల ప్రజలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరుపున రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎంపీలందరూ అమిత్ షాను పార్లమెంటులోనే నిలదీశారన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, వెంటనే పదవికి రాజీనామా చేసి అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలని, అప్పటి వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. దీనిపై అమిత్ షా మాట మారుస్తూ తాను తప్పుగా మాట్లాడలేదని బుకాయిస్తున్నారన్నారని విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ తప్పుగా మాట్లాడిన అమిత్ షా మీద చర్యలు తీసుకోకుండా, అంబేద్కర్ మీద ప్రేమ ఉన్నట్లుగా ట్వీట్లు చేస్తున్నారన్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ పవిత్రంగా భావించే మనుస్మృతిని నమ్ముకుంటే సమాజం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని భావించి ఆనాడే అంబేద్కర్ మనుస్మృతిని కాల్చివేసి నిరసన తెలిపాడని గుర్తుచేశారు. అంబేద్కర్ లాంటి వ్యక్తి బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లను ఏర్పాటు చేశారన్నారు.

3000 సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల ప్రజలు పడ్డ ఇబ్బందులను గుర్తించి, అంబేద్కర్ రాజ్యాంగంలో ఆయా వర్గాలకు రిజర్వేషన్లు పొందుపరిచారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ మ్యాగజైన్ లో నిత్యం అంబేద్కర్ మీద విమర్శలు ప్రచురిస్తుంటారని పేర్కొన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు ప్రతినిధి అని, ఆర్బీఐ ఏర్పాటులో అంబేద్కర్ ప్రముఖ పాత్ర వహించారన్నారని వివరించారు. మణిపూర్ లో రెండేళ్లుగా హింసాకాండా జరుగుతున్నా హోంమంత్రి అమిత్ షా స్పందించడం లేదని విమర్శించారు. మహిళా రక్షణపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అగ్ర వర్ణాలు దళితులపై చేస్తున్న దాడులను ఆపే చర్యలు ఎక్కడా కన్పించడం లేదని ఆరోపించారు. ఈయుగంలో కూడా దళితుల కోసం పోరాటం చేయాల్సి వస్తుందనుకోలేదన్నారు. సమాజంలో మత, కులవిచ్ఛి ఉండడం దురదృష్టమన్నారు.

కాకా వర్ధంతిని నిర్లక్ష్యం చేశారు.

కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాకా వెంకటస్వామికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధం కంటే ప్రజలతో ఉన్న అనుబంధం గొప్పదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. లక్షల మంది పేదలతో ర్యాలీ చేసి 70 వేల మందికి గుడిసెల పట్టాలు ఇప్పించారని తెలిపారు. రామగుండంలో ఆర్ఎఫ్సీఎల్ ఏర్పాటు, సింగరేణిలో కాకా సేవలు ఏ కార్మికుడు మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ తాగు, సాగునీటి కోసం ప్రాణహిత, చేవేళ్ల ప్రాజెక్టుల కోసం కాకా కృషి చేశారని పేర్కొన్నారు.

అలాగే పించన్ విధానాన్ని అమలు చేయించడంలో కాకా పాత్ర ఎంతో ఉందన్నారు.

రేషన్ సిస్టం ఏర్పాటు చేయడంలో కాకా ఎంతో కృషి చేశారని, ప్రత్యేక తెలంగాణ పోరాటంలో 1969 నుంచి కాకా తనదైన శైలిని కనబరిచారని తెలిపారు. అలాంటి కాకా వర్ధంతిని పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. పెద్దపల్లిలో కలెక్టర్ కుల వివక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, భూషణవేన రమేష్ గౌడ్, నల్లాల కనకరాజు, సజ్జాద్, వునుకొండ శ్రీధర్ పటేల్, బండారి సునీల్ గౌడ్, గంగుల సంతోష్, మానుమాండ్ల శ్రీనివాస్, కొలిపాక సంపత్, కీర్తి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరివర్తనను మార్చడం, ఒక సమయంలో ఒక క్లీన్ స్పేస్

పరిశుభ్రత మరియు సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ సుపరిపాలనకు మూలస్తంభాలు. ఈ పద్ధతులు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని మాత్రమే కాకుండా పరిపాలనా దక్షత మరియు పౌర-కేంద్రీకృత పాలనను సూచిస్తాయి. 2001 జఐ-ఊంఃఎయి గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో నగరం యొక్క పరిశుభ్రత మరియు దాని వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థ యొక్క ప్రభావాన్ని సుపరిపాలన యొక్క ఉపయోగకరమైన ప్రాక్సీ సూచికగా ఉపయోగించవచ్చని ఒక సూచన ప్రస్తావించబడింది. భారతదేశంలో, పరిశుభ్రత ప్రచారాలు కేవలం పారిశుద్ధ్య కార్యక్రమాల నుండి పరివర్తనాత్మక కార్యక్రమాల వరకు అభివృద్ధి చెందాయి, పరిశుభ్రత మరియు పాలన సంఘాలను ఉద్ధరించడానికి మరియు ప్రజా వనరులను ఆప్టిమైజ్ చేయడానికి ఎలా కలుస్తాయి.

దీనికి స్పష్టమైన ఉదాహరణ లడఖ్‌లోని నుబ్రా లోయలో కనిపిస్తుంది. ఒకసారి వ్యర్థాలతో చిందరవందరగా, ప్రత్యేక ప్రచారం 4.0 కింద ప్రభుత్వం నేతృత్వంలోని చొరవ 12 టన్నుల చెత్తను శుభ్రం చేయడానికి మరియు కాంక్రీట్ రహదారి కోసం ఆ ప్రాంతాన్ని పునర్నిర్మించడానికి వనరులను సమీకరించింది. ఈ ప్రయత్నం నివాసితులకు ప్రావ్యతను మెరుగుపరచడమే కాకుండా స్థిరమైన అభివృద్ధిని నడపడంలో పరిశుభ్రత యొక్క పరివర్తన శక్తిని కూడా నొక్కి చెప్పింది.

2021 నుండి కొనసాగుతున్న సిరీస్‌లో భాగమైన స్పెషల్ క్యాంపెయిన్ 4.0, స్వచ్ఛతను సంస్థాగతీకరించడానికి ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. డిసెంబర్ 2023 మరియు జూలై 2024 మధ్య, ప్రచారం విశేషమైన ఫలితాలను సాధించింది. ఈ విజయాలు ఆర్థిక వివేకం మరియు సమర్థవంతమైన వనరుల నిర్వహణతో పరిశుభ్రత యొక్క అమరికను ప్రదర్శిస్తాయి

గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవులో, పాత కూలింగ్ టవర్ స్క్రాప్‌లను వేలం వేసి క్లియర్ చేసి, గణనీయమైన స్థలాన్ని ఖాళీ చేశారు. ప్రత్యేక ప్రచారం 4.0లో భాగమైన ఈ చొరవ, సులభతరమైన ఓడరేవు కార్యకలాపాలను ప్రారంభించింది మరియు కార్గో నిర్వహణలో సామర్థ్యాన్ని పెంచింది. పరిశుభ్రత కార్యక్రమాలు నేరుగా ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో, ఆచరణాత్మక పరిష్కారాల పట్ల ప్రభుత్వ నిబద్ధతను ఎలా బలోపేతం చేస్తాయో ఈ ప్రాజెక్ట్ ఉదాహరణగా చూపుతుంది.

భారత ప్రభుత్వంచే అనేక ప్రధాన కార్యక్రమాలు సమగ్ర పరిశుభ్రత లక్ష్యాలను సాధించే దిశగా భారతదేశాన్ని ముందుకు నడిపించాయి:

కేసీఆర్, హరీశ్ రావుకు రాష్ట్ర హైకోర్టులో ఊరట

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావుకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వీరిద్దరిపై భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. వేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కెసిఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కెసిఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది.వేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరుతూ.. సోమవారం కెసిఆర్, హరీశ్‌రావులు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మంగళవారం దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆర్డర్స్ సరిగా లేవని.. నోటీసులను సస్పెండ్ చేసింది. అలాగే, భూపాలపల్లి జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగ మూర్తికి నోటీసులు కోర్టు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 7కు వాయిదా వేసింది.

ఈనెల 31 న సినీ నటుడు డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి వేడుకలు

హైదరాబాద్ డిసెంబర్ ప్రముఖ సినీ నటుడు పద్మభూషణ్ కళావాచస్పతి డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి సందర్భంగా శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 31 మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడ పల్లి త్యాగరాయ గాన సభ లో కవి సమ్మేళనం కొంగరి జగ్గయ్య స్మారక ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు మానస సంస్థ అధ్యక్షులు జి రామచంద్ర రావు, సంస్థ కార్యదర్శి రఘు శ్రీ లు తెలిపారు. ఈసందర్భంగా తిరుపతి వెంకట కవులు రచించిన శ్రీకృష్ణరాయ బారం లోని పడక శీను ప్రదర్శన ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత విద్యావేత్త టీవీ స్వామి, సభాధ్యక్షులుగా సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, విశిష్ట అతిథిగా త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళావీఎన్ జనార్ధన మూర్తి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జి కిషోర్ కుమార్, జి శ్రీనివాసు, సురేంద్ర రాజులకు కళాకారులకు పురస్కారాలను అందజేయనున్నట్లు మానస సంస్థ కార్యదర్శి రఘు శ్రీ మానస అధ్యక్షులు జి రామచంద్ర రావు తెలిపారు

భూమిపై ఉన్న కొన్ని ఆదిమ జీవుల మనుగడ వ్యూహాలను శాస్త్రవేత్తలు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:పురాతన జీవుల యొక్క డొమైన్ అయిన ఆర్కియా యొక్క అధ్యయనం శాస్త్రవేత్తలకు వాటి టాక్సిన్-యాంటిటాక్సిన్ వ్యవస్థల సహాయంతో కఠినమైన పరిస్థితులకు అనుగుణంగా సూక్ష్మ జీవుల మనుగడ వ్యూహాలకు ఆధారాలు ఇచ్చింది.

గ్రహం యొక్క వాతావరణం వేగంగా మారుతున్నందున, సముద్రం మరియు ఉపరితల నీటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, కొన్ని ప్రారంభ వేడి-ప్రేమగల జీవులు తీవ్రమైన వేడిలో జీవించే మార్గాలను ఎలా అభివృద్ధి చేశాయో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమైనది. ఆర్కియా, అంటే గ్రీకులో "పురాతన విషయాలు" అని అర్థం, ఇది భూమిపై ఉన్న పురాతన జీవులలో ఒకటి మరియు ఇది మూడవ జీవి అని పిలువబడే సమూహానికి చెందినది. చాలా ఆర్కియా భూమిపై కొన్ని కఠినమైన వాతావరణాలలో నివసిస్తుంది, ఇది కఠినమైన పరిస్థితులలో జీవితం ఎలా జీవించగలదో అధ్యయనం చేయడానికి వాటిని ఆదర్శంగా చేస్తుంది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క స్వయంప్రతిపత్త సంస్థ అయిన బోస్ ఇన్‌స్టిట్యూట్‌లోని బయోలాజికల్ సైన్సెస్ విభాగంలో డాక్టర్ అభ్రజ్యోతి ఘోష్ మరియు అతని బృందం అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవడంలో కొన్ని ఆర్కియా టాక్సిన్-యాంటిటాక్సిన్ వ్యవస్థలు ఈ జీవులకు ఎలా సహాయపడతాయో అన్వేషించడానికి ప్రయత్నించారు. . మరింత సంక్లిష్టమైన జీవులలో కణ మరణ ప్రక్రియల వలె కాకుండా, ఆర్కియా ఇతర జీవులు మరియు పర్యావరణ కారకాల నుండి ఒత్తిడిని తట్టుకునేందుకు వివిధ ంవ్యవస్థలను ఉపయోగిస్తుంది. వ్యవస్థలు అనేక బ్యాక్టీరియా మరియు ఆర్కియాలో కనిపిస్తాయి, ఇవి పరిణామానికి ముఖ్యమైనవని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఆర్కియాలో వారు ఏమి చేస్తారో మాకు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు.

జర్నల్ ఎఃతినీ (అమెరికన్ సొసైటీ ఫర్ మైక్రోబయాలజీ)లో ప్రచురించబడిన ఇటీవలి అధ్యయనంలో, డాక్టర్ ఘోష్ మరియు అతని బృందం ఆర్కియాలో ంం వ్యవస్థ యొక్క ఒక నవల పనితీరును కనుగొన్నారు. ఈ జీవులకు ఇది ఎలా సహాయపడుతుందో అర్థం చేసుకోవడానికి వారు సల్ఫోలోబస్ అసిడోకాల్డారియస్ అనే వేడి-ప్రేమగల ఆర్కియాన్‌లో నిర్దిష్ట ంం వ్యవస్థను అధ్యయనం చేశారు.

ఈ టిఏ వ్యవస్థ ఒత్తిడిని ఎదుర్కోవడానికి, కఠినమైన పరిస్థితులను తట్టుకుని, బయోఫిల్మ్‌లను రూపొందించడంలో ఈ జీవికి ఎలా సహాయపడుతుందో ఈ అధ్యయనం విశ్లేషిస్తుంది. భారతదేశంలోని అండమాన్ ఉ నికోబార్ దీవులలోని బారెన్ ద్వీపం మరియు ప్రపంచంలోని కొన్ని ఇతర అగ్నిపర్వత ప్రాంతాల వంటి వేడి అగ్నిపర్వత కొలనులు ఉన్న వాతావరణంలో నివసించే . అసిడోకాల్డారియస్‌ను పరిశీలించడం ద్వారా, 90? వరకు వేడిగా ఉండే ఈ పరిశోధన దాని ప్రత్యేక సవాళ్లను హైలైట్ చేస్తుంది మరియు అది ఎలా బ్రతుకుతుంది.

అధిక ఉష్ణోగ్రత వాతావరణంలో మనుగడకు సహాయపడే VapC4 టిఐ వ్యవస్థ యొక్క వివరణాత్మక విశ్లేషణ, వేడి ఒత్తిడి సమయంలో దాని ముఖ్యమైన పాత్రను చూపుతుంది. పరిశోధనలు VapC4 టాక్సిన్ యొక్క అనేక విధులను వెల్లడిస్తాయి, అవి ప్రోటీన్ ఉత్పత్తిని ఆపడం, జీవి స్థితిస్థాపక కణాలను ఏర్పరచడంలో సహాయపడటం మరియు బయోఫిల్మ్ సృష్టిని ప్రభావితం చేయడం వంటివి. కణం వేడి ఒత్తిడిని ఎదుర్కొన్నప్పుడు, ఒత్తిడి-ఉత్తేజిత ప్రోటీజ్ (ఇది ఇంకా ఆర్కియాలో గుర్తించబడలేదు) VapC4 ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది (లేకపోతే ఇది VapC4 టాక్సిన్ యొక్క కార్యాచరణను తనిఖీ చేస్తుంది). VapC4 పోయిన తర్వాత, ఎజీజూఅ4 టాక్సిన్ విడుదల చేయబడుతుంది మరియు ప్రోటీన్ ఉత్పత్తిని ఆపగలదు. ప్రోటీన్ ఉత్పత్తిలో ఈ బ్లాక్ అనేది మనుగడ వ్యూహంలో భాగం, ఇది ఒత్తిడి సమయంలో కణాలు "పెర్సిస్టర్ సెల్స్"గా ఏర్పడటానికి సహాయపడుతుంది. ఈ నిరంతర కణాలు విశ్రాంతి స్థితిలోకి వెళ్లి, శక్తిని ఆదా చేస్తాయి మరియు దెబ్బతిన్న ప్రోటీన్‌లను తయారు చేయకుండా ఉంటాయి. పర్యావరణం మెరుగుపడేంత వరకు కఠినమైన పరిస్థితులను తట్టుకుని జీవించడానికి ఈ నిద్రాణస్థితి వారికి సహాయపడుతుంది. మొత్తంమీద, ఈ పరిశోధన విపరీతమైన వాతావరణంలోటిఏ వ్యవస్థలపై మన అవగాహనను మెరుగుపరుస్తుంది మరియు సూక్ష్మ జీవులు కఠినమైన పరిస్థితులకు ఎలా అనుగుణంగా ఉంటాయో అంతర్దృష్టులను అందిస్తుంది.

బాసరలో మహిళా యూనివర్సిటీ వీసీ పూజలు

ఆదిలాబాద్, డిసెంబర్ 24: బాసర పుణ్యక్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యధనంజయ్ మంగళవారం దర్శించుకొని, పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆచార్య సూర్యా ధనంజయ్ ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అమ్మవారి సన్నిధిలో వైస్ ఛాన్సలర్ సూర్య ధనంజయ్ చేతుల మీదుగా ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి, హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆశీర్వచనం మండపంలో వైస్ ఛాన్స్ లర్ సూర్య ధనంజయ్ ను శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రస్తుత హైకోర్టు న్యాయవాది డా.ధనంజయ్ నాయక్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎస్.ఎస్.ఎస్ ఇంస్ట్రక్టర్ డా.రవితేజ, మంత్రి శ్రీనివాస్, తదితరులున్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు..

అమరావతి, డిసెంబర్ 24:విజయవాడలో సోమవారం ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమి క్రిస్మస్ వేడుకలను మీ అందరితో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కేట్ కట్ చేశారు. లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

క్రిస్టియానిటీ కరుణ, ప్రేమ, సేవకు ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే క్రైస్తవ విద్యాసంస్థలు, ఆసుపత్రులు దేశ ప్రజలకు సేవలందిస్తున్నాయని వివరించారు. ఎన్టీఆర్ కూడా గుంటూరు ఏసీ కాలేజీలోనే చదువుకున్నారని చెప్పారు. క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

గుంటూరులో క్రైస్తవ భవనాన్ని మేం పూర్తి చేసి తీరతామన్నారు. క్రిస్టియన్ మైనరిస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. క్రైస్తవ స్మశాన వాటికల నిర్మాణానికి కృషి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఐదేళ్ల విధ్వంసానికి పరిష్కారం దొరకట్లేదు

అయితే ఈ సందర్భంగా గత పాలకులపై చంద్రబాబు మండిపడ్డారు నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక దూసుకుపోవాలనే మనస్తత్వం మనస్తత్వం ఉన్నప్పటికీ ఆ వెసులుబాటు లేకుండా పోయిందన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన తనకు లేని కష్టాలు ఈసారి ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

గత 6 నెలల నుంచి రాత్

అంబేద్కర్ మాకు మాత్రం ఆరాధ్య దైవం

-అంబేద్కర్ పేరు లక్షల, కోట్ల సారైనా నిత్యం స్మరిస్తూనే ఉంటాం
-అంబేద్కర్ పేరు బీజేపీ నేతలకు ఫ్యాషన్ గా మారింది.
-మనుస్మృతి అమలు చేసేందుకు బీజేపీ, సంఘ్ పరివార్ కుట్ర పన్నింది
-కేంద్ర హోంశాఖ మంత్రి ఆమిషాను వెంటనే బర్తరఫ్ చేయాలి
-టిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 24:(ఎక్స్ ప్రెస్ న్యూస్);అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి ఆమిషాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ పిసిసి ఆధ్వర్యం లో ట్యాంకుబండ్ అంబేత్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ నిర్వహించారు.ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ కలెక్టరేట్ వరకు ఈ భారీ ప్రదర్శన భారీ

ర్యాలీజరిగింది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు ఈ ర్యాలి లో టిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఎంపి అనిల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, జాతీయ నాయకుడు కొప్పుల రాజు డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి సమిరుల్లా తదితరులు పాల్గొన్నారు. నిరసన ర్యాలీ ట్యాంకుబండ్ వద్దకు బారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ నేతలు , కార్యకర్తలు..అంబేద్కర్ ప్రకార్డులను, నీలం రంగు దుస్తులను ధరించి ప్రదర్శనలో కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం హైదరాబాద్ కలెక్టర్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ను అడ్రస్ చేస్తూ వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా టిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ పేరు లక్షల, కోట్ల సారైనా నిత్యం స్మరిస్తూనే ఉంటాం అంబేద్కర్ పేరు బీజేపీ నేతలకు ఫ్యాషన్ అయితే, మాకు మాత్రం ఆరాధ్య దైవ మన్నారు. మనుస్మృతి అమలు చేసేందుకు బీజేపీ, సంఘ్ పరివార్ కుట్ర పన్నిందని, తక్షణమే అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తోందని,అమిత్‌షాపై చర్యలు తీసుకునేంతవరకూ కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతృ త్వంలోని 'ఇండియా' కూటమి నిరసనలు తెలిపి తే కుట్రపూరితమైన కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు× ప్రజావ్యతిరేకతను గమనించి ఇప్పటికైనా ప్రధాని నరేంద్రమోదీ.. అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలతో బీజేపీ పార్టీ ముసుగు తొలిగిపోయిందననేరు. అంబేద్కర్ పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. భారతీయుల ఆరాధ్యమైన అంబేద్కర్‌ను అవమానించిన బీజేపీ తీరును ప్రజాస్వామ్య రీతిలో ఎండగడుతున్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై కేసు నమోదు చేయడం సిగ్గుచేటు. దేవుడి పేరు వాడుకొని రాజకీయ లబ్ది పొందడం బీజేపీ నేతలకు అలవాటు మనుస్మృతిని, వర్కర్‌ను అనుసరించే మీరు అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి మీ నిజస్వరూపాన్ని బట్టబయలు చేశారు నిత్యం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తప్పుపట్టే బీజేపీ నేతలు.. ఇప్పుడు అంబేద్కర్‌ను కూడా తూల నాడుతున్నారు. రాజ్యాంగాన్ని రిరక్షించుకోవడానికి బీజేపీపై పెద్దఎత్తున కాంగ్రెస్ పోరాడుతోందని తెలిపారు.

ఉత్తరాదిని కప్పేసిన మంచు దుప్పటి

న్యూ డిల్లీ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఉత్తరాదిని మంచు దుప్పటి కప్పేసింది జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ లోని చాలా ప్రాంతాల్లో విపరీతంగా మంచు పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణంతో ఆకట్టుకుంటున్నాయి. ఎటుచూసినా మంచు దుప్పటి పరుచుకుని ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మనాలీ తోపాటు రాజధాని సిమ్లాలో దట్టంగా మంచు కురుస్తోంది. హిమపాతం భారీగా పడుతుండటంతో పర్యాటకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విపరీతమైన మంచు కారణంగా రోహతంగ్ లోని సొలాంగ్ అటల్ టన్నెల్ మధ్య సోమవారం రాత్రి దాదాపు వెయ్యికి పైగా వాహనాలు చిక్కుకుపోయాయి. దట్టంగా మంచు కురుస్తుండటంతో ముందు వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. 700 మందికిపైగా పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ఎంపి మల్లు రవిని కలిసిన ఇండియన్ ప్రజా కాంగ్రెస్ డైవ్యాంగ్ జన్ విభాగం నేతలు

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్ డైవ్యాంగ్ జన్ విభాగం, నాయకులు మంగళవారం కాంగ్రెస్ ఎంపి మల్లు రవిని ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా వారు మల్లు రవిని శాలువా పుష్ప గుచ్చం తో సత్కరించారు. అనంతరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులందినోతవాలుపురస్కరించుకొని ఈ నెల 30 సోమవారం అబిడ్స్ లోని సూర్య లోక్ కాంప్లెక్స్ జరగబోయే కార్యక్రమానికి.ముఖ్య అతిథిగా ఆహ్వానుంచడంకరిగిందని ఐపిసి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు కే.బి.శ్రీధర్, డైవ్యాంగ్ జన్ విభాగం జాతీయ అధ్యక్షులు,శివలెంక నాగ ఉదయ లక్ష్మి తెలిపారు.ఇందుకు మల్లు రవి సానుకూలంగా స్పందించి అంగీకరించినట్లు తెలిపారు. మల్లు రవి ని కలిసిన వారిలో డా.గోగిరెడ్డి అంజని దేవి, బండి గంగిరెడ్డి, అల్లాణి పద్మిని, ఫైనాన్స్ రాజు త

వైశ్య లైమ్‌లైట్ అవార్డుల ప్రధానం

హైదరాబాద్, డిసెంబర్ 24, (ఎక్స్ ప్రెస్ న్యూస్);మహిళల కోసం వైశ్య లైమ్‌లైట్ అవార్డులు 2024 సోమవారం రాత్రి ఊఎఅఅలో ప్రదానం చేశారు. వైశ్య కమ్యూనిటీకి చెందిన కొంతమంది మహిళా సాధకులు వారి వృత్తిపరమైన నైపుణ్యం కోసం ఎంపిక చేయబడ్డారు మరియు 500 మందికి పైగా ప్రేక్షకుల సమక్షంలో వారిని సముచితంగా సత్కరించారు. సీనియర్ న్యాయవాది అనురాధ వొబ్బిలిశెట్టి, దుబాయ్‌లోని లీగల్ కన్సల్టెంట్ మరియు ఆర్య వైశ్య నుండి ప్రథమ మహిళ పైలట్ మధు కృష్ణ; అరుణా సుబ్బారావు, మెలోడీ మేకర్; సునైనా బాదం, కామెడియన్ ఆఫ్ ది ఇయర్; దీప్తి మట్టా, ప్రొడక్షన్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్ ఈ అవార్డులను అందుకున్న వారిలో ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన అనురాధ దుబాయ్‌కి వెళ్లి న్యాయవాద వృత్తిని నిర్వహిస్తోంది, మరణశిక్ష నుండి జీవిత ఖైదుకు తగ్గించడం ద్వారా 14 మంది భారతీయుల ప్రాణాలను కాపాడింది. ఆమె దుబాయ్‌లో చాలా మంది అమాయక నిందితులకు సహాయం చేసింది.మైసూరుకు చెందిన మధు కృష్ణ ఇప్పుడు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో కెప్టెన్‌గా ఉన్నారు. ఆమెకు 20 ఏళ్ల అనుభవం ఉంది. పైలట్లకు సమయం చాలా విలువైనది. కొన్నిసార్లు మనం త్వరితగతిన పని చేయాల్సి ఉంటుంది, అని ఆమె సన్మానం తర్వాత మాట్లాడుతూ అన్నారు.దీప్తి మట్టా దక్షిణ భారతదేశంలోని చిత్ర పరిశ్రమలో మొదటి మహిళా ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఆమె 60కి పైగా చిత్రాలకు పనిచేశారు.ఇతర అవార్డు గ్రహీతలలో డాక్టర్ శిరీషా బైసాని, తయారీదారు అవ్ ది ఇయర్; నాగరుచిక కిరణ్, స్టార్టప్ ఆఫ్ ది ఇయర్, శృతి కార్తీక్, ఔఖీఎ, దుబాయ్, యూఏఈ, బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ ; వాణి నాగేంద్ర, సింగర్ ఆఫ్ ది ఇయర్; చైతన్య జైని, బ్యూరోక్రాట్ ఆఫ్ ది ఇయర్; పద్మజా రాణి కె, సంవత్సరపు ప్రభుత్వ అధికారి; సుస్మిత పుప్పా, – ఔఖీఎ, ఆస్ట్రేలియా సంగీత కళాకారిణి ; మీరా రమేష్, విద్యావేత్త ఆఫ్ ది ఇయర్, తిరుచ్చి, తమిళనాడు; అశ్విని శ్రీకాంత్, చెఫ్ ఆఫ్ ది ఇయర్, బెంగళూరు; రజనీ శకుంతల, సంవత్సరపు రచయిత్రి; సౌజన్య ఓఎ, ఇన్స్పిరేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ మరియు రాఘవ రత్న, బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్, ఎఖకమ్యూనిటీ సేవ మరియు కమ్యూనిటీ ప్రాముఖ్యత తెలియజేసే కార్యక్రమంలో భాగంగా మొత్తం 17 మంది వైశ్య మహిళలను గుర్తించి, కొంతమంది ప్రముఖులు సత్కరించినట్లు వైశ్య లైమ్‌లైట్ అవార్డుల వ్యవస్థాపకుడు శివ కుమార్ ఎమ్మడి తెలిపారు.గాయని మంగ్లీ, ఓటీ ఎఉ వెంకటేష్, మాజీ ఓఖ; శ్రీమతి నైనా జైస్వాల్, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి; శ్రీమతి కలువ సుజాత, తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్; శ్రీ గణేష్ బిగాల, మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్; ఓటీ ఉప్పల శ్రీనివాస్, మాజీ చైర్మన్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్; ఓటీ అమరవాది లక్ష్మీనారాయణ, మాజీ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి; డాక్టర్ ఎం శరవణ, ఓఐఅ కర్ణాటక మున్నుగు అతిథులు పాల్గొని అవార్డులను అందజేశారు.

గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ! 6100 కోట్ల పెట్టుబడులు

-అంగీకారం తెలిపిన బీపీసీఎల్ కంపెనీ
-విజయం సాధించిన సీఎం చంద్రబాబు
-కూటమి ప్రభుత్వం చొరవతోనే బీపీసీఎల్ రాక
-పోటీకి వచ్చిన ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు
-అయినా కాదని ఏపీకే వస్తున్న అతిపెద్ద కంపెనీ
-ఢిల్లీవెళ్లి కేంద్ర మంత్రులతో చర్చలు జరిపిన సీఎం
-బీపీసీఎల్ ప్రతినిధులతోనూ పలుమార్లు భేటీ
-ఏపీకి వచ్చి పరిస్థితులు అంచనా వేసిన ప్రతినిధుల బృందం
-పెట్టుబడులకు సానుకూలంగా స్పందించిన కంపెనీ
-మచిలీపట్నం ఏరియాలో భూ కేటాయింపులకు ప్రభుత్వం రెడీ

అమరావతి, డిసెంబర్ 24:ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు తీరంలో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని 6100 కోట్లతో చేపట్టనున్నారు. ప్రీ ప్రాజెక్ట్ కార్యకలాపాలతో పాటు ఇతర అధ్యయనాలు, భూమి గుర్తించడం, భూ సేకరణ, సవివరమైన సాధ్యాసాధ్యాల నివేదిక తయారీ, పర్యావరణ ప్రభావ అంచనా, ప్రాథమిక డిజైన్ ఇంజనీరింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ ఎండ్ ఇంజనీరింగ్ డిజైన్ మొదలైనవి చేపడతారని బీపీసీఎల్ వివరించింది.

పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు సక్సెస్..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడంలో సీఎం చంద్రబాబు విజయం సాధించారు. బీజేపీ అధికారంలో ఉన్న మరో రెండు రాష్ట్రాలతో పాటు ఉత్తరప్రదేశ్, గుజరాత్, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీ బీపీసీఎల్ రిఫైనరీ దక్కించుకోడానికి తీవ్ర ప్రయత్నాలు చేశాయి. బీపీసీఎల్ ఈ ప్రాజెక్టులో సుమారు 50,000 కోట్ల పెట్టుబడి పెడుతుందని ప్రచారం జరిగినా ప్రాథమికంగా 6100కోట్ల పెట్టుబడులకు అమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు వేర్వేరు ప్రాంతాల్లో రిఫైనరీల ఏర్పాటు కోసం పోటీ పడ్డాయి. బీపీసీఎల్ సీఎండీ జి కృష్ణ కుమార్ నేతృత్వంలోని బీపీసీఎల్ ఉన్నతాధికారులు గత జులైలో అమరావతిలో సీఎం చంద్రబాబుతో సమావేశమై ప్రతిపాదనపై ప్రాథమిక చర్చలు జరిపారు.

కేంద్ర పెద్దలతోనూ మంతనాలు..

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ కీలక మిత్రపక్షంగా ఉంది. మరో ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ, హెచ్‌పీసీఎల్, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్వహిస్తోంది. హెచ్‌పీసీఎల్ వైజాగ్ రిఫైనరీ, 8.3 మిలియన్ మెట్రిక్ టన్నుల వార్షిక సామర్థ్యంతో, ప్రస్తుతం 15 ఎంఎంటీపీఏకి చేరుకోవడానికి విస్తరణలో ఉంది. గత జూన్‌లో ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కోసం చంద్రబాబు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. కాగా, బీపీసీఎల్ ఏపీలో మొదటి మెగా పెట్టుబడి కానుంది.

భూ కేటాయింపులకు ఓకే..

గత జూన్ లో జరిగిన చర్చల్లో, రిఫైనరీ ఏర్పాటుకు కనీసం 4,000 నుండి 5,000 ఎకరాల భూమి అవసరమని బీపీసీఎల్ బృందం సీఎం చంద్రబాబుకు సూచించింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వర్గాల సమాచారం ప్రకారం రిఫైనరీ స్థాపన కోసం మచిలీపట్నంలో బీపీసీఎల్‌కు కావాల్సినంత భూమి అందించవచ్చు. ఇక్కడ పోర్టు నిర్మాణం కూడా జరుగుతోంది. ప్రస్తుతం, బీపీసీఎల్ ముంబయి, కొచ్చి, మధ్యప్రదేశ్‌లోని బినాలో మూడు రిఫైనరీలను నిర్వహిస్తోంది, వార్షిక శుద్ధి సామర్థ్యం దాదాపు 36 ఎంఎంటీపీఏతో ఉంటుంది. కొత్త ప్రతిపాదిత రిఫైనరీ 12 ఎంఎంటీపీఏతో సామర్థ్యాన్ని కలిగి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

6100 కోట్ల పెట్టుబడులకు సన్నద్ధం..

ఇటీవల న్యూఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు ఏపీలో బీపీసీఎల్? పెట్టుబడులపై కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో చర్చించారు. అంతేకాకుండా బీపీసీఎల్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపారు. 90 రోజుల్లోగా కంపెనీకి అవసరమైన భూమిని కేటాయిస్తామని ఆ సంస్థ బృందానికి చెప్పానని, ప్రాజెక్ట్ స్థాపనకు అవసరమైన వివరణాత్మక, అవసరమైన ప్రతిపాదనలతో ముందుకు రావాలని కంపెనీ ప్రతినిధులను కోరినట్లు సీఎం గతంలో చెప్పారు. సాధ్యాసాధ్యాల నివేదికతో అక్టోబర్ నాటికి తిరిగి వస్తామని అప్పట్లో బీపీసీఎల్ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. తాజాగా ?6100కోట్ల పెట్టుబడులు పెట్టనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించినట్టైంది.

సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్..!

-97లక్షలపైగా చికెన్ బిర్యానీలు ఆర్డర్ చేసిన హైదరాబాదీలు..
-ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచిన స్విగ్గి.

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అది పార్టీ అయినా.. మరే సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు.దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి (ఖాలితిణణఎ) 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది.ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగడ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్‌ల్ప్పుడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు.ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం,ఖాలితిణణఎ డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

ఇంజనీరింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి

కర్నూలు డిసెంబర్ 24: కర్నూలులో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి మృతిచెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నరదాగా స్నేహితులతో కలిసి బయటికి వెళ్లిన విద్యార్థి తిరిగి రాకుండా శవమై కనిపించాడు. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు కర్నూలులోని కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్న రాంప్రసాద్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. సోమవారం ఉదయం తన ఆరుగురు స్నేహితులతో కలిసి హాస్టల్ నుంచి బయటకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో ఏం జరిగింది ఏమో తెలియదు కానీ బావిలో రాంప్రసాద్ రెడ్డి శవమై కనిపించాడు.

బావిలో పడి మృతి

ఒకరోజు గడిచినా విద్యార్థి మృతిపై తల్లిదండ్రులకు కాలేజీ యాజమాన్యం సమాచారం ఇవ్వలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు కాలేజీ వద్దకు చేరుకున్నారు. యాజమాన్య తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే రాంప్రసాద్ మృతిపై కాలేజీ యాజమాన్యం చెప్పకపోగా.. ఐదు లక్షల రూపాయలు ఇస్తాం.. కాలేజీ ముందు ఆందోళన చేయొద్దని తల్లిదండ్రులతో డీల్ చేసినట్లు సమాచారం.

బిడ్డ మృతిచెందడంతో కాలేజీ ముందు విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు కాలేజీ దగ్గరకు చేసుకున్నారు. అనంతరం ఆందోళన చేస్తున్న వారికి సర్ది చెప్పారు. తమ బిడ్డని కావాలనే చంపేశానంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనిపైన కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

42 శాతం రిజర్వేషన్లను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోం : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, డిసెంబర్ 24:సామాజిక రెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని, హామీల అమలు కోసం పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బీసీలకు ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళ వారం నాడు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, విశ్వకర్మ కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. తమకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బీసీల సమస్యలను ప్రభు త్వం పట్టించుకోకపోవడం దారుణ మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను కుదేలు చేస్తున్నదని విమర్శించారు. కుల వృత్తుల వారికి ప్రభుత్వం కనీస మద్దతు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధికంగా బీసీ విద్యార్థులు లబ్ది పొందే ఫీజు రియింబర్స్‌మెంట్, పూలే స్కాలర్ షిప్ పథకాల నిధుల విడుద లలో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బీసీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐక్యతను చాటి హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీద్దామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీసీల కోసం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని, ఇప్పుడు వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటి వరకు బీసీ సంక్షేమానికి ఎంత ఖర్చు చేశారని చెప్పాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు బొల్లా శివ శంకర్, తెలంగాణ ముది రాజ్ మహాసభ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, దాసరి నరేష్ ముదిరాజ్, నాగభూషణం ముదిరాజ్, భిక్షపతి ముదిరాజ్, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ ఉ ఫౌండర్ విశ్వనాథుల పుష్పగిరి, యూత్ వింగ్ కార్యదర్శి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతాపరావు జాదవ్, రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) ఆయుష్ ఒక వీడియో సందేశంలో పరిశోధన ప్రచురణలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:నేషనల్ హోమియోపతి ఇన్ మెంటల్ హెల్త్ ఇన్ మెంటల్ హెల్త్ (ఔఊఖీఎఓఊ), సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (అఅఖీఊ) ఆధ్వర్యం లో రెండు రోజుల 'మానసిక ఆరోగ్యంలో హోమియోపతిపై జాతీయ సదస్సు' నిర్వహించబడింది. ఆయుష్, 2024 డిసెంబర్ 23-24 తేదీలలో ఇన్స్టిట్యూట్ యొక్క 'గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్' జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం ఔఊఖీఎఓఊ ఆడిటోరియం.

ఈ ఫ్లాగ్-ఆఫ్ ఈవెంట్‌ను 23 డిసెంబర్ 2024న ముఖ్య అతిథి, రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) ఆయుష్ తన వీడియో సందేశం ద్వారా శ్రీ ప్రతాపరావు జాదవ్ ప్రారంభించారు. స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని సంస్థకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ప్రారంభించారు. మానసిక ఆరోగ్యంపై హోమియోపతి యొక్క సహకారాన్ని ఆయన ప్రస్తావించారు మరియు పరిశోధన ప్రచురణలు మరియు పురోగతి గురించి సంస్థ యొక్క ప్రయత్నాలను ప్రశంసించారు.

మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో హోమియోపతి పాత్రను ఆప్టిమైజ్ చేయడం' అనే అంశంతో సదస్సు జరిగింది. ఈ సదస్సు భారతదేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థల నుండి మానసిక ఆరోగ్యంలో ఇంటర్ డిసిప్లినరీ నిపుణుల కలయికకు సాక్ష్యంగా నిలిచింది మరియు 'మానసిక ఆరోగ్యంలో హోమియోపతి' కోసం భవిష్యత్ రోడ్ మ్యాప్‌ను చేరుకోవడానికి మేధోమథన సెషన్‌లు, ప్యానెల్ చర్చలు మొదలైనవి నిర్వహించబడ్డాయి. ఈ సమావేశం అంతిమంగా దేశం యొక్క మానసిక ఆరోగ్య జోక్య వ్యూహాలతో హోమియోపతి యొక్క సురక్షితమైన మరియు కనిష్ట దుష్ప్రభావ వైద్య వ్యవస్థను ఉపయోగించడంలో సహాయపడింది.

CCRH డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుభాష్ కౌశిక్ స్వాగతోపన్యాసం చేశారు. అతను NHRIMH యొక్క సంస్థాగత సెటప్ గురించి సంక్షిప్త ప్రసంగం చేశాడు. NHRIMH లో సాధించిన విజయాలు, ప్రచురణలు, పరిశోధనా పని, పేషెంట్ కేర్ మరియు పోస్ట్-గ్రాడ్యుయేట్ కోర్సులను ఆయన ప్రస్తావించారు. వేదికపై ఉన్న ప్రతినిధులందరికీ గౌరవం ఇస్తూ, వారికి స్వాగతం పలికి, సంస్థ వ్యవస్థాపకుడికి నివాళులు అర్పిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

కొడికున్నిల్ సురేష్, పార్లమెంటు సభ్యుడు (మావెలిక్కర), కేరళ; డాక్టర్ అనిల్ ఖురానా, నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి చైర్మన్; ఈ కార్యక్రమానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ సలహాదారు (హోమియోపతి) డాక్టర్ సంగీత దుగ్గల్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. శ. ఎన్‌హెచ్‌ఆర్‌ఐఎంహెచ్ సౌకర్యాలు మరియు వృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని, ఆసుపత్రికి కొత్త బ్లాక్ నిర్మాణానికి 400 కోట్ల రూపాయల విడుదల గురించి కొడికున్నిల్ సురేష్ ప్రస్తావించారు. ఔఊఖీఎఓఊ యొక్క పనితీరు మరియు కార్యకలాపాలను సమాజానికి ప్రచారం చేయవలసిన అవసరాన్ని కూడా ఆయన నొక్కిచెప్పారు, తద్వారా సంస్థ అందించే సౌకర్యాలు మరియు చికిత్సల గురించి ఎక్కువ మంది ప్రజలు తెలుసుకోవచ్చు.

ప్రతి రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం .. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుపతి, డిసెంబర్ 24: దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు . స్విమ్స్ హాస్పిటల్‌కి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ లో 6 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన టీటీడీ పాలకమండలి సమావేశ వివరాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఈవో శ్యామలరావుతో కలసి మీడియాకు వెల్లడించారు.

భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

సాధారణ భక్తులకు తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై కసరత్తు చేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే పలు విదేశీ కంపెనీల డెమోలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇవాళ కూడా రెండు కంపెనీల ప్రజంటేషన్‌ను పరిశీలించామని, మిగతా కంపెనీల కాన్సెప్టులను కూడా పరిశీలించి మరో రెండు మూడు నెలల్లో సౌలభ్యమైన విధానాన్ని అమలు చేస్తామని బీఆర్ నాయుడు వివరించారు. తిరుమలలో ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. భక్తుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుండటంతో అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు..ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

ఆ నిర్ణయాలు ఇవే..

ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం

టీటీడీ నిర్వహణలో ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి లేఖ పంపాలని నిర్ణయం. జాతీయ స్థాయి హోదా లభిస్తే పేదలకు మరింత విస్తృతంగా సేవలు.

టీటీడీ వైద్య విభాగంలో అవసరం మేరకు సిబ్బందిని నియమించుకోవాలని నిర్ణయం

అన్నప్రసాదం విభాగంలో 258 మందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవాలని నిర్ణయం

ప్రముఖ బ్రాండెడ్ హోటళ్ల యాజమాన్యాలకు తిరుమలలో క్యాంటీన్ టెండర్లు

టెండర్ నియమావళి మార్చి ప్రముఖ హోటళ్లకు కాంట్రాక్టు అప్పగించాలని నిర్ణయం

భక్తుల ఆరోగ్య రీత్యా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ శాఖ ప్రారంభం

ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులతో నిత్యం తిరుమలలోని ప్రైవేటు హోటళ్లలో ఆహార పదార్థాల తనిఖీలు

తిరుపతిలోని కంచి కామకోటి పీఠం వారి సంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యా దాన ట్రస్టు ద్వారా రూ.2 కోట్ల నిధుల మంజూరుకు నిర్ణయం

6 టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణానికి రూ.3.36 కోట్ల నిధులు మంజూరు

ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సేవలను ఉపయోగించుకోవాలని, తిరుమలకు వచ్చే భక్తుల నుంచి డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం

ముంబయిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నిర్మాణానికి కేటాయించిన స్థలం లీజు ధర రూ.20 కోట్ల నుంచి తగ్గించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపాలని నిర్ణయం

శారద పీఠానికి కేటాయించిన స్థలాన్ని వెనక్కి తీసుకోవాలని నిర్ణయం

విక్షిత్ భారత్‌కు భారతదేశ మార్గం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:ఐక్య రాజ్యసమితి సుపరిపాలనను భాగస్వామ్య, ఏకాభిప్రాయ ఆధారిత, జవాబుదారీతనం, పారదర్శకత, ప్రతిస్పందించే, సమర్థవంతమైన మరియు సమర్థవంతమైన, సమానమైన మరియు సమగ్రమైన మరియు చట్ట నియమాన్ని అనుసరించే పాలనగా వివరిస్తుంది. సుపరిపాలన యొక్క ఒక ప్రధాన లక్ష్యం పౌరుల చేరికను నిర్ధారించడం. పాలనా ప్రక్రియలలో పౌరుల భాగస్వామ్యం మరియు ఏకాభిప్రాయ నిర్మాణం, సమానత్వాన్ని నిర్ధారించడం మరియు ప్రభుత్వం ద్వారా జవాబుదారీతనం, పారదర్శకత మరియు ప్రతిస్పందనను నిర్వహించడం ద్వారా సమగ్రత నిర్మించబడుతుంది. ఇది పౌరుల జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడం.

ఈజ్ ఆఫ్ లివింగ్', భారతదేశపు సుపరిపాలన ప్రయత్నానికి కీలకమైన స్తంభం, అభివృద్ధి యొక్క అంతిమ లక్ష్యం జీవనోపాధిని మెరుగుపరచడం కాబట్టి పౌరుల మెరుగైన శ్రేయస్సును అంచనా వేయడానికి ఒక ఫ్రేమ్‌వర్క్. సరళీకృత ప్రక్రియలు, అధునాతన సాంకేతికత మరియు పౌరుల-మొదటి విధానాల ద్వారా, దేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాలలో కూడా సుపరిపాలన యొక్క ప్రయోజనాలు ప్రతి వ్యక్తికి చేరేలా ఈ దృక్పథం నిర్ధారిస్తుంది. పౌరులకు 'సౌలభ్యం' సాధించా లనే తపనలో, డిజిటలైజేషన్ గేమ్-ఛేంజర్. సుపరిపాలన మరియు సమగ్రతను నిర్ధారించడానికి ఇది కీలకమైనది, అనగా, పారదర్శకత, సామర్థ్యం మరియు ప్రాప్యతను మెరుగుపరచడం, గౌరవప్రదమైన మరియు సంతృప్తికర మైన జీవితాలను గడపడానికి వ్యక్తులను శక్తివంతం చేయడం.

దీనికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ మిస్టర్ సురేష్‌భాయ్ పటేల్ కథ నుండి వచ్చింది. మిస్టర్ పటేల్ దాద్రా మరియు నగర్ హవేలీ మరియు డామన్ డయ్యూ నుండి వచ్చిన చిన్న రైతు. ఒక రోజు, అతని పిల్లల పాఠశాల తన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించమని అడిగాడు. ప్రభుత్వ ప్రక్రియల గురించి ఎటువంటి సమాచారం లేకపోవడంతో కలవరపడ్డాడు, అతను స్థానిక అధికారుల నుండి సర్టిఫికేట్ పొందేందుకు తన ప్రయత్నాలలో చాలా డబ్బు మరియు సమయాన్ని వెచ్చించాల్సి వచ్చింది. అతని అన్వేషణలో, అతను తన గ్రామ పంచాయతీ కార్యాలయంలో సరళ సేవా కేంద్రం (ఖూఐ) చూశాడు. ఖూఐలోని ఆపరేటర్ మొత్తం ప్రక్రియను అతనికి వివరించాడు మరియు అతని ఆదాయ ధృవీకరణ పత్రాన్ని మాత్రమే కాకుండా అతని పిల్లల జనన ధృవీకరణ పత్రాన్ని కూడా పొందడంలో అతనికి సహాయం చేశాడు. అతను ఫారమ్ సమర్పణలు, ఆమోదాలు మరియు సర్టిఫికేట్ ఉత్పత్తి గురించి తెలియజేస్తూ వాటాను అందుకున్నాడు. దీని ఫలితంగా, సకాలంలో పత్ర సమర్పణ కారణంగా అతని బిడ్డ పాఠశాల నుండి స్కాలర్‌షిప్ పొందింది

కాకతీయ ఘటనలో..ఉపాధ్యాయుడిపై కేసు నమోదు !

నిజామాబాద్, డిసెంబర్ 24: నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో జరిగిన ఘటనలో ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసినట్లు మూడవ టౌన్ ఎస్ఐ తెలిపారు.

గత కొన్ని రోజుల క్రితం కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థి మనోభావాలు దెబ్బతినేలా ఉపాధ్యాయుడు అవమానపరిచాడు.

దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు న్యాయం చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు స్థానిక మూడో టౌన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పాఠశాలలో జరిగిన ఘటనపై తోటి విద్యార్థులతో పోలీసులు విచారణ చేపట్టారు.

సత్య యుగ ప్రక్షాళనకు నాంది పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాలు

-పిరమిడ్ మహాధ్యాన యాగచక్రాల్లో పాల్గొన్న కోవూరి సత్యనారాయణ గౌడ్

రంగా రెడ్డి డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కడ్తాల్, మహేశ్వర కైలాసపురి పిరమిడ్ క్షేత్రంలో పి.ఎస్.ఎస్ ఎమ్ పిరమిడ్ మాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాలు నిర్వహించారు. ఈ యొక్క పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఇలాంటి వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి, గ్రామాల నుండి సుమారు పది లక్షల పిరమిడ్ మాస్టర్లు కదలి రావడం పత్రీజీ మహా ధ్యాన యాగ చక్రాల వేడుకలను డిసెంబర్ 21 నుండి 31 వరకు కన్నుల విన్నుల సంబరాలతో జరుపుకోవడం మరియు ఒక మంచి మార్పు కోరుతూ సత్య యుగ ప్రక్షాళనకు నాంది పలుకుతుందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి మరియు వివిధ రాష్ట్రాల పిరమిడ్ మాస్టర్లు పత్రీజీ మహాధ్యాన యాగ చక్రాల్లో పాల్గొని పిరమిడ్ జగత్,శాకార జగత్, ధ్యాన జగత్ ఏర్పాటుకు సహకరించి భారతదేశ నలుమూలల జరిగే పిరమిడ్ మాస్టర్ల సమావేశాలను, శాఖాహార ర్యాలీలను విజయవంతం చేయాలని పేరుపేరునా కోరారు. పత్రీజీ మహా ధ్యాన యాగ చక్రాల్లో కైలాసపురి ఇన్చార్జ్ మాధవి మాస్టర్, పి.ఎస్.ఎస్.ఎం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి , కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డి, మారం శివప్రసాద్ , రవి శంకర్ మాస్టర్ , సేవాదళ్ అధ్యక్షులు భూపతి రాజు , పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ఆనంద్ కుమార్ , బోధన్ సాయిల్ మాస్టర్, సంగారెడ్డి జిల్లా పి ఎస్ ఎస్ ఎమ్ అధ్యక్షులు పి.సంగమేశ్వర్ మాస్టర్ మరియు వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రసాభాస

అమరావతి, డిసెంబర్ 24:ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధిపై మాది అంటే మాది అని వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వివాదం తో సమావేశం గందరగోళంగా మారింది. ఇరుపక్షాల వాదనలు మిన్నంటడంతో సమావేశం అర్ధాంతరంగా ముగించారు. మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెయస్ రఘు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముందుగా వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ అజెండా అంశాలు అన్ని ఆమోదిస్తున్నట్లు తెలపడంతో సభ్యులందరూ ఆమోదం తెలిపారు. పరస్పరం క్రిస్మస్, నూతన సంవత్సర, శ్రీ నీలకంఠేశ్వర రథోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఈ సందర్భంగా టీడీపీ ఫ్లోర్ లీడర్, 21 వార్డు కౌన్సిలర్ దయాసాగర్ మాట్లాడుతూ పట్టణంలో సెంటర్ లైటింగ్ సిస్టం, ఎంబి చర్చి దగ్గర సిసి రోడ్డుకు నిధులు కేటాయించి వేయించిన ఘనత ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డికి దక్కిందని, గతంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సగం నిధులు తక్కిన నిధులు ప్రస్తుత ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి కేటాయించారని, శాశ్వత తాగునీటి పథకం ఏఐబి నిధులకు సంబంధించి రూ.141 కోట్లు జివో 2018 లో బీవీ తెచ్చారని అనడంతో వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. గతంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సెయింట్ లైటింగ్ కు అప్పటిలోనే నిధులు కేటాయించారనీ సగం పనులు చేయడం మాజీ ఎమ్మెల్యేకు అలవాటు లేదన్నారు. ఇక సెంటర్ లైటింగ్ కు తదితర అభివృద్ధికి ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి ఏ నిధులు తెచ్చారో తెలపాలని ప్రశ్నించారు.

దీంతో సమావేశంలో గందరగోళం ఏర్పడింది. ఇరువురు వాగ్వివాదానికి దిగారు. స్పష్టత ఇవ్వాలని కమిషనర్ ను కోరారు. అయినా కౌన్సిల్ లో బలం వైసీపీదేనని, మేము అభివృద్ధికి సహకరిస్తూ ఉన్నామని, అలాంటప్పుడు ఎమ్మెల్యే నిధులు ఎక్కడి నుండి తెచ్చారని వైస్ ఛైర్మన్ అన్నారు. ఆ సమయంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ అధికారం కోల్పోయిన తరువాత, అధికారంలో ఉన్న పార్టీ అభివృద్ధి చేసినట్లు అనడంతో కౌన్సిల్ పూర్తి కోరం మాదేననీ పట్టణ అభివృద్ధి మాదే అన్నారు.

యేసు ప్రభువు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 24: మెన్నోనైట్ బ్రదర్స్ క్రైస్తవ సంఘం ప్రతినిధులు క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. దయ, సేవాగుణం, క్షమాగుణం కలిగిన యేసు ప్రభువు జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టమస్ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అని, ముఖ్యమంత్రిగా గత ప్రభుత్వంలో ఆ నిర్ణయం తీసుకున్న కేసీఆర్‌కే ఆ ఘనత దక్కుతుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

డాక్టర్ నాగేష్ కురువ అంర్జాతీయ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డ్ ప్రదానం

విజయవాడ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జాతీయ తెలుగు కళాకారుల సాంస్కృతిక సేవ సంస్థానం ఆధ్వర్యంలో జాతీయ అంత జాతీయ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కు జరిగినట్టు వంటి పోటీ లో నేషనల్ ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ జేఏసీ నేషనల్ అధ్యక్షులు ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ పీపుల్ నేషనల్ అధ్యక్షులు కురుమ కురుబ సంక్షేమ సంఘము నేషనల్ అధ్యక్షులు బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ విద్యార్థి పోరాట సంక్షేమ సంఘము ప్రజా బ్లడ్ బి ఎన్ డి ఎస్ ఆర్ కె ఎల్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ నాగేష్ కురువ ఎన్నికైనారు.

నిరు పేద కుటుంబం లకు తన బ్లడ్ ద్వారా హాస్పిటల్ లో వెళ్లి అయన ఉండి పేసెంట్ లకు బ్లడ్ ఇపించడం ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ కులాల విద్యార్థి లకు అధిక ఫ్రిజ్ గాని వేస్తె ప్రవేట్ కాలేజీ లకు ప్రవేట్ వెళ్లి అక్కడ యాజమాన్యం తో మాట్లాడి ఫ్రిజు తగ్గించడం, పేద కుటుంబం ల కోసం మ్యారేజ్ బిర్యో ద్వారా నీరు పేద కుటుంబం లకు తన వంతు గా పెళ్లిళ్లు చూసి వివాహం చేయడం, అదే విదంగా కరోనా సమయం లో హాస్పిటల్ లో అన్న దానం కళాకారుల కు వికలాంగుల లకు దుప్పటి లు వస్త్రాలు వాళ్లకు కావలిసిన వస్త్రాలు కూడ అందిచడం వంటి అనేక సేవాకార్యక్రమాలకు గుర్తిమ్పుకుగాను జాతీయ అంత జాతీయ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సవార్డు అందజేసారు.

విజయవాడ లోని రాఘవ పార్కు ఆఫ్ ఠాగూర్ గ్రంధాలయం లో జరిగిన కార్యక్రమం లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు అడిసినెయల్ ఎస్పీ జి మురళి కృష్ణ ,డాక్టర్ ఉషారాణి , చీఫ్ గెస్ట్ ఏపీ రైతు సంఘము. నేషనల్ అధ్యక్షులు జాతీయ అంతర్ జాతీయ నాయకులు తో అందరు చేతులు మీదుగా జాతీయ అంతర్ జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్ తో సపటికెట్ పాటు గజ మాల తో వేద మంత్రం తో డాక్టర్ నాగేష్ కురువకు అవార్డు సపటికెట్ అందించారు.

అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం



తిరుపతి, డిసెంబర్ 24: తిరుపతి లక్కీ ఫర్ యూ ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన సూర్య పవన్ కుమార్ అనే భక్తుడు టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఒక కోటి 10వేల 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుపతిలో టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరికి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఈవో, అదనపు ఈవో అభినందించారు.

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 28 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 16 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 65,656 మంది భక్తులు దర్శించుకోగా 24,360 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా స్వామివారికి రూ. 4.15 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- భారతీయ జనతా పార్టీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి భహిరంగ లేఖ

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని భారతీయ జనతా పార్టీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి భహిరంగ లేఖ రాసారు గత సంవత్సరం ఆగష్టు సెప్టెంబర్ నెలలో ఉద్యోగులు సమ్మెకు దిగారు. అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి గా ఉన్న తమరు వారికి సంఘీభావం తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా వారి సమస్యలను అటకెక్కించారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు అలవికాని ఎన్నో హామీలిచ్చి ఇప్పుడు గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.

ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోగా ప్రజా పాలన విజయోత్సవాల పేరిట, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసారని ఆరోపించారు. 1. సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని,. 2. అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని,3. ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని,. 4. ఖూం ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్న, చేసిన వారికి రూ.25 లక్షలు ఇవ్వాలని,5. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని,. 6. సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలని,.సమగ్ర శిక్షా ఉద్యోగుల పై నాణ్యమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేసారు. లేని ఎడల భారతీయ జనతా పార్టీ శాసన సభ పక్ష తరపున సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతుగా నిలబడి రాబోవు రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

అన్నదాత- వ్యాపార వేత్త

దేశానికి అన్నం పెట్టే అమ్మ రైతు, గాది నింపే నాన్న రైతు. అదాటున ఆత్మహత్య గావించె రైతు తప్పిదం నేడు తన కుటంబాన్ని కాదు రేపు యావద్దేశాన్నే నడివీధిన పడవేస్తుందనడం నిష్ఠుర సత్యం. ఒక వైపు కనీస యమ్.యస్.పి. (కనీస మద్దతు ధర) అందించక రైతు గొంతు నులిమే ప్రభుత్వాలే మరో వైపు రుణమాఫీలు, రైతుబంధుల పేరిట రైతుకు ఊపిరులూదె ద్విపాత్రాభినయం గావించడం దళారుల నీడలో సేదతీరిన వారి దీనావస్థకు నిదర్శనం. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా యమ్.యస్.పి. గగన కుసుమమే. రాష్ట్రాలకేమో అది తన పరిధిలో లేని అంశం. కొన్ని పార్టీలైతే ఏకంగా పథకాల పేరిట సేద్యమెరుగని పట్టాదారుకి రైతు కంచంలో వడ్డించడం మళ్ళీ దాన్ని కేంద్రంలో భేష్ అని పొగిడించుకోవడం వారి రాజకీయ చతురతకి, రైతు పట్ల ఉన్న ప్రేమకి నిదర్శనం. సంక్షేమాన్నే అభివృద్ధని చూపించిన వారికే రాజకీయంలో నూకలు మిగిలే రోజులివి. ఇక రైతు ఆ వైపు నుండే ఎర్రతివాచీ ఆశించడం ఎంత వరకు సబబు. యమ్.ఆర్.పి. (గరిష్ట రిటైల్ ధర) అధికారతతో విపణిలోకి దర్జాగా వచ్చే ప్రతి వస్తువుల్లో యమ్.యస్.పి. సైతం నోచుకోనిది ప్రకృతి బీభత్సాలకు లోనయ్యే రైతు సేద్య ఫలమే.



విత్తన లేమి, పెట్టుబడికి అప్పులు, ఎరువుల కొరత, వర్షాభావం, అకాలవర్షం, గిడ్డంగుల ఎద్దడి, ఉపాధి హామీలు లాక్కెళ్లడంతో కొరవడిన కూలీలు, అన్నింటికీ మించి తన కోసమే పనిచేసే మార్కెటింగ్ భాగస్వామి లేకపోవడం ఇలా రైతుకు ప్రతి అడుగులో అడ్డంకులెన్నో. ఔఖీః నివేదిక ప్రకారం ఒక్క 2022 సంవత్సరంలోనే ఋణభారంతో 11,290 మంది రైతులు, వ్యవసాయ రంగ కూలీలు ఆత్మహత్య గావిం చారు. ఇంకా ఎందరో రైతులు ఉరి కొయ్య నీడలోనే జీవనం సాగిస్తున్నారు. కర్ణుడి చావు కంటే ఎక్కువ కారణాలే దాగున్నాయి రైతు చావులో.

వేల కోట్లతో సాలీనా దూసుకెళ్లే సినీ పరిశ్రమకు కోరినప్పుడల్లా కాసులు కురిపించేది బతుకు దుర్భరమైన మన రైతన్నే. ఈ రోజు దేశమంతా తన కాళ్ళ మీద తాను నిలబడి భోంచేస్తుందంటే అదంతా ఈ దేశంలోని రైతు బలమే. కానీ ఆ రైతే తన కాళ్ళ మీద తాను నిలబడలేక పోవడానికి కారణం తనలోని బలహీనమైన వ్యాపార సరళి మాత్రమే.

వ్యవసాయ రంగం ఒక వైపు ఉరికొయ్యకు నెలవైతే కొండొకచో రైతుకు సిరులనందిచక పోలేదు. రైతు ఒక్కడైతే సాంకేతికత దూరమవుతుంది, భారమవుతుంది.

సంఘటితమవుతేనే ఒంటరితనం మాయమవుతుంది, గెలుపు ఖాయమవుతుంది. ఒకటి, రెండు గ్రామాలలోని రైతులంతా ఐక్యమవ్వాలి. ఐక్యతే వారి విజయానికి మొదటి మెట్టు. ఇక నుండి ఏ రైతూ ఒంటరి పోరాటం చేయకూడదు.

అప్పుడే రైతులంతా ఒకే పంట వేసుకుని తమ గిట్టుబాటు ధరకి తామే తిలోదకాలు ఇవ్వరు. 20ఏళ్ల క్రింద మొదలై 500కి పైగా ఏర్పడ్డ ఎఫ్.పి.ఓ.లు (రైతు ఉత్పత్తి దారుల సంఘాలు) ఒకవైపు రైతుకు చేయందిస్తూనే మరోవైపు కేంద్ర బడ్జెట్లో వేలకోట్లతో తమ అస్తిత్వానికి వన్నెలద్దుకోవటం అస్తమిస్తున్న రైతు జీవితానికి గొప్ప వెలుగు రేఖ. ఐతే ప్రతీ రైతు ఈ వెలుగు రేఖను అందిపుచ్చుకోవడానికి అడుగులు వేయాలి. మడితో వెలిగే మాగాణిలో ఎఫ్.పి.ఓ.ని అందిపుచ్చుకొని వ్యవసాయ రంగాన్ని వెలిగించాలి. సంగమే రైతు బలం. రైతు ఐక్యత ముందు తమ కష్టాలన్నీ చెల్లాచెదురవటం ఖాయం. ఒక్క నీటి చుక్క కూడా వృధా కాకుండా చూసే 'సెన్సర్ల'ను కొనుగోలు చేయాలి. చీడ ఉన్న మొక్క పై మాత్రమే క్రిమి సంహారక మందు స్ప్రే చేసే 'నిక్ రోబోటిక్స్'ని ఉపయోగించాలి. దీని ద్వారా నీటి ఖర్చు, మందుల ఖర్చు తగ్గుతుంది. రైతుకు చేయందించే ఎన్నో ఆప్స్ నేడు చరవాణిలో చేరి రైతుల మన్ననలందుకుంటున్నాయి. ఒక రోగికి వైద్యుడు ఎంత సునిశితంగా పరీక్షిస్తాడో, ఎంత మోతాదులో మందు నిస్తాడో, ఏ భాగానికి రోగాన్ని తొలగిస్తాడో అంతే కచ్చితంగా తన పంటలో ఏ ఆకుకు చీడ ఉందో, ఏ కాండానికి పురుగు ఉందో ఎంత మోతాదులో క్రిమి సంహారక మందు అవసరమో తెలిపే 'ప్రెసిషన్ అగ్రికల్చర్'ను రైతు అందిపుచ్చుకుంటేనే ఖర్చు తగ్గడమే కాకుండా అనవసర రసాయనాల నుండి రేపటి తరానికి భూమిని కాపాడుకోగలడు. పంట కోతకి వచ్చే నాటికే, కొనేవాడు రైతు ముంగిట కొలువు తీరాలి. రైతుకు నచ్చిన ధరకి కొనేవాడిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి.

అప్పుడు రవాణాభారం, పంట నిలువల, అమ్మడానికి పడిగాపులు వంటి వాటి నుండి కూడా విముక్తుడవుతాడు.

తరగతి గదిలో ఉపాధ్యాయులు వ్యవసాయం యొక్క ఉనికిని విశదపరచాలి. నేటి బాలల భవిష్యత్ కళ రైతవ్వాలి. చిన్నప్పటి నుండే వ్యవసాయం అన్నది మహోన్నత వృత్తే గాక కడు దేశ సేవ అన్న వాస్తవం వేళ్లూనుకోవాలి. అది వారికి గొప్ప వృత్తే కాకుండా భారత జాతికి భద్రతా కవచమవుతుంది. రైతు ఆర్థికంగా పరిపుష్టమైననాడు అది అందరికీ గౌరవం. రైతు లాభపడితే, కౌలు రైతులతో పాటు కర్షక రంగ కార్మికులు కూడా మనగలుగుతారు. ఇంటికొచ్చిన కొత్త అల్లుడికి వడ్డించిన కంచంలా రైతు జీవితం కళకళలాడాలి.

తద్వారా కోళ్లు, మేకలు, చేపలు, గేదెలు, కుటీర పరిశ్రమలు అప్పుడే గ్రామం బతుకుతుంది. పట్నానికి పై మెరుగులు చూసి మోసపోయే యువత వలసలు ఆగుతాయి. ఉపాధికి పట్టం కట్టబడుతుంది.

రైతు ఆత్మహత్యలు చరిత్రకే పరిమితం కావాలి. ఎవరి ఉదాసీనతో, జాలియో రైతు పేరు వద్దకు కూడా దరి చేరకూడదు.

వాడికేంట్రా రైతు అనాలి. అన్నదాత వ్యాపారవేత్త కాగలిగిన నాడే ఆదరణీయమైన వృత్తి రేపటి యువతకు ఆదర్శప్రాయం అవుతుంది.

లక్షలకోట్ల రుణాల్లో కుంగిన వ్యవసాయ రంగ రథ చక్రాలు బయటకు లాగినపుడే దేశానికి రైతు శాపం తప్పేది, ప్రగతి సిద్ధించేది.

-రెడ్డిశెట్టి పవన్ కుమార్
9392941388.

రామేశ్వరం తీరంలో కలకలం.. దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా గుర్తించిన మహిళ..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం ఆలయం వద్ద షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆలయ సందర్శనకు వెళ్లిన ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. సముద్రతీరంలో దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా లభ్యమైంది. ఇది చూసిన సదరు భక్తురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది.

పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం ఆలయ సందర్శనకు వెళ్లింది. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం ఆచరించింది. అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తీరం వద్ద ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్లింది. అక్కడ రహస్యంగా ఉంచిన కెమెరాలను గుర్తించింది. ఈ విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు, ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.

మహిళ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆలయ అధికారులు గదిలో రహస్యంగా అమర్చిన కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. బూత్ నిర్వాహకులు రాజేష్‌ను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ తర్వాత నమీపంలో టీస్టాల్ నడుపుతున్న మీరా మొయిదీన్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. అతడు రాజేష్‌కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

పాముకాటుతో వృద్ధుడు మృతి

అమరావతి, డిసెంబర్ 24:శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలంలోని మల్లూరు గ్రామంలో పాముకాటుతో వృద్ధుడు మరణిం చాడు. కుటుంబ సభ్యుల తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈ గ్రామానికి చెందిన నీళ్ళ బాలకృష్ణ య్య(75) పాముకాటుతో మరణిం చారు.

ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు. నివాస గృహానికి సమీపంలో పశువులు ఉండగా, వాటి వద్దకు వెళ్తూ పాము కాటుకు గురయ్యాడు. మృతిచెందిన విషయాన్ని గ్రామ రెవెన్యూ అధికారుల తో పాటు పంచాయతీ అధికారులకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

కొడుకును స్కూల్ బస్ ఎక్కిస్తుండగా విద్యుత్ షాక్.. మహిళ పరిస్థితి విషమం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: ఆమె రోజులాగే సోమవారం ఉదయం కూడా తన కొడుకును స్కూల్ బస్సు ఎక్కించేందుకు వెళ్లింది. బస్సు రాగానే కొడుకును ఆ బస్ ఎక్కిస్తూ విద్యుత్ షాక్‌కు గురైంది. స్థానికులు రక్షించేందుకు ప్రయత్నించి ఆమె శరీరం నుంచి మంటలు రావడంతో భయంతో వెనుకడుగు వేశారు. ఆ తర్వాత బస్సును ముందుకు తీయించి తీవ్రంగా గాయపడిన మహిళను, ఆమె కొడుకును ఆస్పత్రికి తరలిం చారు.వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటకలోని కలబురగికి చెందిన 34 ఏళ్ల మహిళ ఎప్పటిలాగానే సోమవారం కూడా అంగ వికలుడు అయిన తన కొడుకును స్కూల్ బస్సు ఎక్కించేందుకు తీసుకెళ్లింది. కాసేపు స్టాప్‌లో వేచిచూసిన తర్వాత బస్సు రావడంతో కొడుకును బస్సు ఎక్కించేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో ఆమెకు విద్యుత్ షాక్ తగలడంతో కిందపడిపోయింది.

స్థానికులు గమనించి ఆమెను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ ఆమె శరీరం నుంచి మంటలు రావడం చూసి వెనక్కి తగ్గారు. వెంటనే డ్రైవర్‌ను అప్రమత్తం చేసి బస్సును ముందుకు తీయించారు. ఆ తర్వాత తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన మహిళను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ఘటనలో ఆమె కొడుకుకు కూడా గాయాలయ్యాయి. అయితే అతనికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్కూల్ బస్సు ఆగిన చోట ఓ విద్యుత్ వైర్ తెగి వేలాడుతుండటమే ప్రమాదానికి కారణమని వారు తెలిపారు. తెగి వేలాడుతున్న విద్యుత్ వైర్ స్కూల్ బస్సుకు తగలడంతో.. బస్సు విద్యుత్ ప్రసరణ జరిగిందని, ఆ బస్సును బాధిత మహిళ పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురైందని పోలీసులు నిర్ధారించారు. విద్యుత్ వైర్ వేలాడుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పట్టాలు తప్పిన సౌరాష్ట్ర ఎక్స్‌ప్రెస్

గుజరాత్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గుజరాత్‌లోని సూరత్‌కు 27 కిమీ. దూరంలో ఉన్న కిమ్ స్టేషన్ వద్ద మంగళవారం దాదర్-పోర్బందర్ సౌరాష్ట్ర ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. రైలు నంబరు 19015 ఇంజను వెనకే ఉన్న నాన్‌ప్యాసెంజర్ కోచ్ తాలూకు నాలుగు చక్రాలు మధ్యాహ్నం 3.32 గంటలకు పట్టాలు తప్పాయి. రైలు పోర్బందర్‌కు వెళుతున్నప్పుడు ఈ ఘటన జరిగిందని పశ్చిమ రైల్వే చీఫ్ పిఆర్‌వో వినీత్ అభిషేక్ తెలిపారు. 'ప్రయాణికులు లేక రైల్వే సిబ్బందికి.. ఎవరికీ ఎలాంటి గాయం లేక హానీ జరగలేదని, ఆ రూట్‌లో రైళ్ల రాకపోకలకు కూడా ఎలాంటి ఇబ్బంది కలుగలేదన్నారు. ఎందుకంటే ఎక్స్‌ట్రా లూప్ లైన్ కూడా అక్కడ అందుబాటులో ఉంది' అని ఆయన వివరించారు.

తెలంగాణకు సమగ్ర సాంస్కృతిక విధానం రూపకల్పన జరగాలి..

-ఎంఎల్సిఆచార్య కోదండరాం

-డా. సబ్బని లక్ష్మీనారాయణ రాసిన సమగ్ర తెలంగాణ సాహిత్య గ్రంథము ఆవిష్కరణ!

హైదరాబాద్, డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రత్యేక తెలంగాణను సాధించుకున్న మనము తెలంగాణకు సమగ్ర సాంస్కృతిక విధానాన్ని రూపొందించుకోవాలని ఇందులకు తెలంగాణ నిపుణులు, అధ్యయన వేత్తలు, ఉద్యమకారులు ముందుకు రావలసిందిగా తెలంగాణ ఉద్యమనేత తెలంగాణ, ఉద్యమంలో జేఏసీ చైర్మన్ గా క్రియా శీలక పాత్ర పోషించిన ఎంఎల్సి ఆచార్య కోదండరాం సూచించారు. తెలంగాణ ఉద్యమ సీనియర్ రచయిత, డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ రాసిన సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యము అనే గ్రంథాన్ని ఆచార్య కోదండరాం గారు హైదరాబాద్ బుక్ ఫేర్ వేదికపై మంగళవారం సాయంత్రము ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము పర్యాటక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వము రూపొందించినట్లు చెప్పారు. 15 ఏళ్ల తెలంగాణ మలి ఉద్యమ స్వరూపాన్ని ఈ దశాబ్ది తెలంగాణ సాధన తర్వాత పున: సమీక్షించుకోవడం ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో రకనిపించని కొంతమంది నేతలు, ప్రస్తుతము తెలంగాణ పేరిట సమావేశాలు నిర్వహించడము ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు.. తోపుడు బండి సాదిక్ అలి వేదికపై ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ కవి సంకేపల్లి నాగేంద్ర శర్మ అధ్యక్షత వహించారు. అతిథులుగా సీనియర్ సాహితీవేత్త సంగిశెట్టి శ్రీనివాస్, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, జాతీయ స్వాతంత్ర సమరయోధుల కుటుంబాల జాతీయ అధ్యక్షులు బోయినపల్లి హనుమంతరావు తదితరులు వేదికను అలంకరించారు. ఆచార్య కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ జేఏసీ 15 సంవత్సరాల క్రితం ఈ రోజున ఏర్పాటైన విషయాన్ని గుర్తుకు తెచ్చారు. తెలంగాణ ఉద్యమ స్వరూపాన్ని వివిధ కోణాల్లో నిపుణులతో అధ్యయనం చేసి డజన్ పుస్తకాలు రాసి ఒక సంకలనంగా మలిచిన రచయిత డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణను ఆచార్య కోదండరాం అభినందించారు.

హైదరాబాద్ బుక్ ఫేర్ అధ్యక్షులు, ప్రముఖ కవి యాకుబ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రంథ రచయిత సబ్బని లక్ష్మీనారాయణ గారు ఈ గ్రంథాన్ని సంకలనం చేయడం ద్వారా తెలంగాణ ఉద్యమ చరిత్ర పునర్నిర్మాణములో తమ వంతు పాత్రను పోషించారని, వారు ఇతర రచయితల రచనలను అభినందించే విశాల హృదయం ఉన్నవారని ప్రశంసించారు.సీనియర్ సాహితీ విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించి దశలవారీగా తెలంగాణ ఉద్యమస్వరూపాన్ని పుస్తకంగా తెచ్చిన డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణను తెలంగాణ సీనియర్ ఉద్యమ అధ్యయనవేత్తగా అభినందించారు. ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ అధికార భాష సంఘం చైర్మన్ పదవులు ఖాళీలుగా ఉన్నాయని, వాటిని సత్వరమే పూరించాలని సంగిశెట్టి కోరారు. ఈ సంస్థల అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలని కోదండరామును అభ్యర్థించారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన బోయినపల్లి హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ మలి ఉద్యమాన్ని సబ్బని ఆవిష్కరించిన విధానాన్ని అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన సంకేపల్లి నాగేంద్ర శర్మ మాట్లాడుతూ తెలుగు ప్రాచీన హోదా కేంద్ర శాఖని ఒకటి హైదరాబాదులో ఏర్పాటు చేయాలని కోరారు. పుస్తక రచయిత రచయిత డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ మలి ఉద్యమాన్ని సూక్ష్మంగా పరిశీలించి అధ్యయనం చేసి ఏప్పటికప్పుడు 12 పుస్తకాల ద్వారా ఈ సమగ్ర సాహిత్య గ్రంథాన్ని వెలువరిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రంథాన్ని త్వరలో ఆంగ్లంలోకి అనువదిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ కాలువ మల్లయ్య, కెవి సంతోష్ బాబు, పిఎస్ కిషన్, గాయకుడు కాసు మహేందర్ రాజు, కోయి కోటేశ్వర రావు, రఘు శ్రీ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ఉద్దేశం

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలతో తేటతెల్లం
- రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం ఎక్కి అదే రాజ్యాంగ కర్త ను అవహేళన
- అమిత్ షా రాజీనామా కోరడం నైతిక హక్కు
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
- అమిత్ షా వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయ్
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ప్రభుత్వం ప్రధాన ఎజెండా అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ...రాజ్యాంగాన్ని బలహీన పరచాలని బిజెపి భావిస్తుంది అని గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారని ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంట్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతిని కోరుతున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అందుకు అనుగుణంగా పాలన అందించినటువంటి ఏ ప్రభుత్వాన్ని అయినా ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తించదు అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన కలుగుతుందంటే అందుకు రాజ్యాంగం దానిని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి కారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆ మేధావికృషిని గుర్తించి అందరూ నివాళులర్పిస్తున్నా రని తెలిపారు. రాజ్యాంగం అంటే ఏ కొద్దిమంది దళితులో, పేదవారు బలహీన వర్గాలు గిరిజనులకు సంబంధించినది కాదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి సంబంధించినదని అన్నారు. ఇంత గొప్ప రాజ్యాంగానికి విరుద్ధంగా దానిని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ ని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు అని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...ప్రపంచ దేశంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశం అని అమిత్ షా వాక్యాలు భారతదేశ అన్ని కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. దేశంలో అన్ని కులాలు, మతాలు అన్నదమ్ముల కలిసి ఉంటున్నాయని బిజెపి నీచ సంస్కృతికి తెర లేపుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ పార్టీ పునరాలోచించుకోవాలి అని అంబేద్కర్ పై అణిచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టరు కి మేమోరాండం ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మానవత రాందాస్ నాయక్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, మాజీ శాసనమండలి సభ్యులు కోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐఎన్టియుసి, మహిళా, సేవాదళ్, ఎస్సీ సెల్, కిసాన్ సెల్, కాంగ్రెస్ ఓబీసీ సెల్, మైనార్టీ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, ఏఐసీసీ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి జడ్పీ

సెంటర్ నందు గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహారా-ముక్తార్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐఎన్టీయూసీ, మహిళా, సేవాదళ్, ఎస్సీ సెల్, కిసాన్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, హారిక నాయుడు, బి-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, వేజెండ్ల సాయి, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మి వెంకన్న, మిక్కిలినేని మంజుల-నరెందర్, ఎండీ ముస్తఫా-రఫేథా భేగం, కొప్పెర సరిత-ఉపేందర్, పల్లెబోయిన భారతి-చంద్రం, రాపర్తి శరత్, పాలెపు విజయ-వెంకన్న, పైడిపల్లి రోహిణి-సత్యనారాయణ, మందడపు లక్ష్మి-మనోహర్, పాకాలపాటి విజయనిర్మల-శేషగిరి, షేక్ జాన్ భి మీరా, రావూరి సైదుబాబు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, చల్లా ప్రతిభరెడ్డి, లక్ష్మి, షేక్ నసీమ, అనిల్, దొడ్డ ప్రవీణ్, ఏలూరి రవి, బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, గజ్జెల్లి వెంకన్న, ఖమ్మం జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, సంపటం అరసింహారావు, సాదే శంకర్, తూములూరి లక్ష్మి-నరసింహరావు, కల్వకుంట్ల గోపాల్, గడ్డికొప్పుల ఆనందరావు, ఎండీ వై.పాషా, కందుల శ్రీను, కొలిపొంగు రమేష్, ఇతర కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్,మండల, పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, ఖమ్మం నగర డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

- ప్రత్యేక దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఖమ్మం, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కటింగ్ అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ...పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మేరి, శాంత